నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 31 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 70
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ పాడ్యమి రా.3.54 వరకు, పూర్వాషాఢ రా.1.00, వర్జ్యం ఉ.10.15 నుంచి 11.53 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.36 వరకు

## అంతరిక్షంలో
# ట్రాఫిక్ జామ్

● అందుకే స్పేడెక్స్ ఆలస్యం
● స్పేడెక్స్ ప్రయోగం ఆలస్యంపై ఇస్రో చీఫ్ ఎస్. సోమ్‌నాథ్



5 లో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ ఏడాది చేపట్టిన చివరి ప్రయోగం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ స్పేడెక్స్ (ప్రయోగం ) ఆలస్యానికి గల కారణాన్ని వివరించారు. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ వల్లే అనుకున్న సమయానికి జరగాల్సిన ప్రయోగానికి అంతరాయం కలిగినట్లు తెలిపారు. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## రాష్ట్రాన్ని కరువు రహితంగా
# చేయడమే లక్ష్యం

● వరదల కాలంలో గోదావరి జలాలను బనకచర్లకు తరలించేందుకు భారీ ప్రాజెక్టుకు రూపకల్పన ● గోదావరిలో వరదల సమయంలో 280 టిఎంసిల నీటిని కృష్ణాడెల్టాకు, సీమకు తరలించేందుకు ప్రణాళిక ● 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ● దాదాపు రూ.70,000 - 80,000 కోట్ల ప్రాజెక్టుతో రాష్ట్రానికి జలహారతి ● ఇరిగేషన్ శాఖపై ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష



2 లో

రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తారంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరు తుంది. అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృాధాగా సముద్రంలో కలుస్తోంది.

## కేసీఆర్ ప్రస్తావన వద్దు

● సభలో హరీష్‌కు పొన్నం వినతి ● కేసీఆర్ నాయకత్వంలో పీవీకి భారతరత్న ఇవ్వాలని ఇదే అసెంబ్లీలో తీర్మానం ● కేంద్రం కూడా స్పందించి పీవీకి భారతరత్న ఇచ్చింది ● హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం



వివరాలు-5లో

## ప్రజాభిప్రాయానికి తగ్గట్టే రాష్ట్రంలో పాలన

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణలో రగులుతున్న
# బిసి ఉద్యమం

**ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు**

● నాలుగు నెలల్లో... గల్లీ నుంచి ఢిల్లీ దాకా, ఎగిసి పడుతున్న బిసిల ఉద్యమం ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవి నాయకత్వం ● తెలంగాణ గడ్డపై ఎగుస్తున్న బీసీల పోరాటం ● కుల గణన సాధనలో కీలకపాత్ర ● ఎం.ఎస్.ఎం.ఇ పాలసీలో బీసీల ప్రస్తావన ● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై పోరాటానికి కార్యాచరణ ప్రణాళిక ● స్వచ్ఛందంగా కలిసి వస్తున్న అన్ని వర్గాలు ● రాజకీయ పార్టీల నుండి మొదలు స్వచ్ఛంద సంస్థల వరకు బీసీ ఉద్యమంలో మమేకం



3 లో

పోరాటాలకు చిరునామా తెలంగాణ, ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ, అణచివేతపై తిరుగు బావుటా తెలంగాణ, తెలంగాణ గడ్డ పై నేడు బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తోంది. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం బీసీ ఉద్యమానికి బీసీల రాజ్యాధికారానికి లక్ష్యంగా ఎన్నో సంఘాలు సంస్థలు పార్టీల నేతలు నేడు పోరాటాలు చేస్తున్నాయి తెలంగాణలోనే బీసీ ఉద్యమ సంస్థలకు సంఘాలకు మూస ధోరణిఅంశాలపై పోరాటాలతో ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తోంది.

## మన్మోహన్ సింగ్‌కు
# భారతరత్న ఇవ్వాలి



3 లో

● దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదిన నేత ● ఆర్థిక సంస్కరణల రూపశిల్పి ● ప్రపంచంతో పోటీపడేలా పునాది వేసిన నాయకులు ● దేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నేత ● ఆయన మృతి దేశానికి తీరని లోటు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. "మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.

## అంతా ఇంతే!




ఇక్కడి నుండి బయటకు రండి సార్ వాళ్లకు బయపడ్డారకుంటారు

## మాది చేతల ప్రభుత్వం

● చంద్రబాబు హయాంలో బీసీలకు పెద్ద పీట ● గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం ● రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



2 లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్య దర్శిగా బీసీ వ్యక్తి అయిన విజయానంద్ నియామకం చంద్రబాబుకు, ఎన్డీయే ప్రభుత్వానికి బీసీలపై ఉన్న గౌరవాన్ని తెలియచేస్తోందని పేర్కొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణంపై
# కాంగ్రెస్ రాజకీయం



● ఆయన మరణం దేశానికి తీరని లోటు ● మాజీ ప్రధాని చేసిన సేవలు ఎవరు మరిచి పోరు ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆయనను కలిసే అవకాశం తనకు దక్కిందని తెలిపారు.

## పక్కా ప్రణాళికతో రహదారుల అభివృద్ధి

● విజయవాడలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు ● ఆటోనగర్‌లో వివిధ మార్గాల లారీలు ప్రవేశించేందుకు పలు రోడ్లు పరిశీలన ● బల్లెం వారి వీధి, మహానాడు రోడ్, శక్తి కళ్యాణ మండపం రోడ్లు పరిశీలన ● ఈ ఏరియాల్లో పర్యటించిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్



2 లో



నేటి దినపత్రిక సూర్య చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నూకారపు సూర్య ప్రకాశ రావు చేతులమీదుగా 'సూర్య 2025' క్యాలెండర్ ఆవిష్కరణ. చిత్రంలో సంస్థ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి ఎస్. భాస్కర్ రావు, హెచ్.ఆర్ మేనేజర్ వై.నాగభూషణం, యాడ్స్ మేనేజర్‌లు ఎ.సత్యనారాయణ, బి.శ్రీనివాస్, కృష్ణ మోహన్ వెబ్‌సైట్ ఇంచార్జి అహ్మద్ తదితరులు.



# నూతనంగా వితంతువులకు పింఛన్లు మంజూరు - మంత్రి కొండపల్లి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిక సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామని అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చామని తెలిపారు. దీన్నే స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నామని తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) క్యాటగిరీలో పింఛను మంజూరు చేశామన్నారు. వీరికి డిసెంబర్ 31వ తేదీన రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామని తెలిపారు. అలాగే గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛను తీసుకోని 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నామని ఆయన అన్నారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

# రాష్ట్రాన్ని కరువు రహితంగా చేయడమే లక్ష్యం

- వరదల కాలంలో గోదావరి జలాలను బనకచర్లకు తరలించేందుకు భారీ ప్రాజెక్టుకు రూపకల్పన
- గోదావరిలో వరదల సమయంలో 280 టిఎంసిల నీటిని కృష్ణాడెల్టాకు, సీమకు తరలించేందుకు ప్రణాళిక
- 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- దాదాపు రూ.70,000 - 80,000 కోట్ల ప్రాజెక్టు తో రాష్ట్రానికి జలహారతి
- ఇరిగేషన్ శాఖపై ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తారంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరుతుంది. అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటి నుంచి 280 టిఎంసిలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు కార్యచరణ అమలు చేయబోతున్నారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ఈ రోజు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ప్రాజెక్టు వివరాలు**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదావు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు. ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, , నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

**ఇటు కృష్ణా డెల్టాకు..అటు సీమకు...**

ఈ ప్రాజెక్టు పూర్తతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృథాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన

- అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, డిసెంబర్ 30 :- ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పనితీరుతో ప్రజల్ని మెప్పించాలని, అప్పుడే ప్రజారంజక పాలన సాకారమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయ సేకరించి అందుగుతగ్గట్టు అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఇకపై ప్రతి సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.

**ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్**

దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ పనితీరు మెరుగుపరుకోవచ్చన్నారు. బస్సు సమయానికి వచ్చిందా లేదా.? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ముందుగా ఏడు పెద్ద దేవాలయాల్లో ప్రయోగాత్మకంగా ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలికసదుపాయాలు, నిర్ణీత వేళకు దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా, మందులు ఆసుపత్రిలో ఇచ్చారా లేక బయట కొనుగోలు చేశారా, ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.


**రోడ్ల మరమ్మతులపైనా అభిప్రాయ సేకరణ**

రాష్ట్రంలో రూ.860 కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతులపైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. తద్వారా ఏవైనా ఫిర్యాదులు, అసంతృప్తి ఉంటే దానికి గల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీ మేర రహదారులపై గుంతలు పూడ్చినట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. పింఛను పంపిణీలో కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను ఇస్తున్నారా లేదా అనేది జీపీఎస్ అనుసంధానం ద్వారా తెలుసుకోవాలన్నారు. బెల్టు షాపులు ఎక్కడైనా ఉన్నాయా అన్న సమాచారాన్ని ప్రజల నుంచి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ప్రభుత్వ సామాజిక ఆస్తులకు జీఐఎస్**

రాష్ట్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను జీఐఎస్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకు గాను 2,044 పంచాయతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలనవి కూడా జనవరిలోవు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097 మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంతమంది డేటాను సేకరించామని ఇంకా మిగిలిన 31.17 లక్షల మంది డేటా జనవరి నెలాఖరులోవు సేకరిస్తామన్నారు. అలాగే 6 ఏళ్ల వయసులో వున్న 10.23 లక్షల మంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులు తెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. డ్రోన్ల సేవలు రాష్ట్రంలో ఎవరికి అవసరం ఉందో ఆ సమాచారాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు డ్రోన్లు వినియోగం అందుబాటులోకి తెస్తే వారికి సమయంతో పాటు అదనపు ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## కరవు సీమకు చంద్రబాబు ఓ వరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రధాన నదులను అనుసంధానించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఏటా సముద్రంలో కలిసిపోయే గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని రాయలసీమను సస్యాశ్యామలం చేయాలన్న చంద్రబాబు తపన ఫలితంగానే గోదావరి – క్రిష్ణా – పెన్నా నదుల అనుసంధానం జరగబోతోందన్నారు. ఎప్పటి నుంచో కేవలం ప్రతిపాదనల్లోనే ఉండిపోయిన నదుల అనుసంధాన ప్రక్రియ సీఎం ప్రత్యేక చొరవతో కార్యరూపం దాల్చబోతుండటం హర్షించదగ్గ పరిణామన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆయనకున్న ప్రత్యేక పలుకుబడిని విశాల ప్రజా ప్రయోజనాలకు ఉపయోగిస్తున్న తీరు రాష్ట్ర భవిష్యత్తుపై చంద్రబాబుకున్న బాధ్యతకు అద్దం పడుతుందన్నారు. సీమ జిల్లాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సీఎం ఆలోచనకు నిదర్శనమే ఈ నదుల అనుసంధానమని పేర్కొన్నారు. వరద సమయంలో గోదావరి నుంచి రోజుకు రెండు మూడు టీఎంసీల నీటిని మళ్ళించడం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# ఇది చేతల ప్రభుత్వం

- చంద్రబాబు హయాంలో బీసీలకు పెద్ద పీట
- గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ వ్యక్తి అయిన విజయానంద్ నియామకం చంద్రబాబుకు, ఎన్డీయే ప్రభుత్వానికి బీసీలపై ఉన్న గౌరవాన్ని తెలియచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీలపై దాడులు జరిగాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రధానమైన, బాధ్యతాయుతమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రపంచ వ్యాప్తంగా కొలిచే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో గా బీసీ వ్యక్తి శ్యామలారావును నియమించడం హర్షణీయం అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం మున్ముందు బీసీలకు మేలు చేకూర్చే పథకాలు మరిన్ని ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# ప్రముఖులే వ్యవస్థకు ఆదర్శం

- అట్టహాసంగా తెలంగాణ కొప్పుల వెలమ వార్షికోత్సవ సభ
- నిష్ణాతులైన మేధావులు, ప్రముఖులకు ఘన సత్కారం
- సమాజానికి సేవలు అందిస్తున్న కొప్పుల వెలమల గౌరవం
- అందరం ఐక్యతతో ఉండి నిరుపేద కొప్పుల వెలమ అభివృద్ధికి కృషి
- అన్ని వర్గాలు ఏకమై సమాజానికి సేవలు అందించాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రముఖులే వ్యవస్థకు ఆదర్శనీయమని తెలంగాణ కొప్పుల వెలమ సంఘం అధ్యక్షుడు పోల లక్ష్మణ్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి కొప్పుల వెలమ రాష్ట్ర అధ్యక్షులు పోల లక్ష్మణ్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కొప్పుల వెలమల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొల్లి రామకృష్ణ, డి.ఎస్.పి తేర్లి శివన్నాయుడు, పారిశ్రామికవేత్త గొల్లు బాబురావు, విద్యాసంస్థల అధినేత నల్ల అప్పల నాయుడు, ఆరోగ్య డైట్ చైర్మన్ డాక్టర్ వూడి లక్ష్మణ్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ (గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్), గొర్లె వెంకట నరసింహారాజు, సినీ ఎడిటర్ ప్రవీణ్ వూడి, కిరో థెరపిస్ట్ నటుడు దర్శకుడు డాక్టర్ గవిరెడ్డి గౌరీ శంకర్, హైకోర్టు న్యాయవాది పెద్దింటి అనిల్ ముఖర్జీ లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహితలకు పూలమాలలు వేసి, శాలువా కప్పి, సన్మాన పత్రాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కూనిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కొప్పు వెలమల సంక్షేమానికి తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. కొప్పుల వెలమలలో అభివృద్ధి చెందిన వారు కొప్పుల వెలమల్లో నిరుపేదలుగా ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. వివిధ రంగాలలో అభివృద్ధి చెంది సమాజానికి సేవలందిస్తూ కొప్పుల వెలమల జాతి అవున్నత్యాన్ని ప్రపంచానికి ఇనుమడింప జేయాలని సూచించారు. సన్మానాన్ని అందుకున్న ప్రముఖులు మాట్లాడుతూ తాము కొప్పుల వెలమల కులంలో జన్మించి కష్టపడి చదువుకొని దేశ విదేశాల్లో సైతం సేవలందిస్తున్నామని అన్నారు. తాము కొప్పుల వెలమల కులంలో జన్మించిన రుణాన్ని తీర్చుకునేందుకు కులంలో ఉన్న నిరుపేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.. రాష్ట్ర సంఘ బాధ్యులు అల్లు వెంకట మల్లీశ్వర రావు, నల్ల బలరాం, శీరా తవిటి నాయుడు , మర్రావు సత్యం, తెంటు ముసలినాయుడు, పకీర్ నాయుడు, పప్పల ధనలక్ష్మీ, కొల్లి రమ్య, బంకురు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నేతృత్వంలో

# బీసీలకు అందలం

**సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్ నియామకంపై మంత్రి సవిత హర్షం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీల పట్ల నిబద్ధతను సీఎం చంద్రబాబునాయుడును మరోసారి చాటుకున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. నూతన సీఎస్ గా బీసీ బిడ్డ విజయానంద్ ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ ఆవిర్భావ నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు...బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కు సీఎం చంద్రబాబుకు అవకాశమిచ్చారన్నారు. ఏపీ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఓ బీసీ అధికారి సీఎస్ నియమితులవ్వడం గర్వంగా ఉందన్నారు. బీసీ బిడ్డకు కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

**బీసీలకు కీలక బాధ్యతలు**

చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిస్తోందని మంత్రి సవిత తెలిపారు. తన కేబినెట్ లో మంత్రులుగా ఎనిమిది మందికి అవకాశమిచ్చారన్నారు. మరో బీసీ సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడిని శాసన సభ స్పీకర్ గా నియమించారన్నారు. కింజరావు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్ నిమియతులయ్యారన్నారు. సీఎస్ తోపాటు డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం గర్వకారణమన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను పట్టించుకున్న పాపానలోలేదన్నారు. కీలకమైన పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

## ఎమ్మెల్సీ అయ్యాకే కేబినెట్‌లోకి నాగబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన సోదరుడు నాగబాబును ఎమ్మెల్సీ అయిన తరువాతనే కేబినెట్‌లోకి వస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. పార్టీ కోసం నాగబాబు ఎంతో చేశారు. అయన నా సోదరుడు కాకపోయినా, ఆయన స్థానంలో ఎవరున్నా, కావు సామాజికవర్గం కాకపోయినా ఆ స్థానంలో ఉన్న వాళ్లకు అవకాశం ఇచ్చేవాడినని చెప్పారు. కందుల దుర్గేష్‌ది ఏ కులమో నాకు తెలియదు, దెండ్ల మనోహర్ స్థానంలో ఎవరైనా ఎస్సీ, బీసీ నేత.నాతో కలిసి పనిచేసి ఉంటే వాళ్లకే అవకాశం ఇచ్చేవాడినని చిట్ చాట్ లో తెలిపారు. కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసేవాళ్లను వారసత్వంగా చూడలేమన్నారు. మార్చిలో నాగబాబు ఎమ్మెల్సీ అవుతారని, ఆ తరువాతనే కేబినెట్‌లోకి వస్తారని చెప్పారు.

### సీఎస్‌గా బీసీ నియామకం

## చంద్రబాబు నిబద్ధతకు నిదర్శన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పాలనా యంత్రాంగంలో అత్యంత కీలక స్థానంలో బీసీ వ్యక్తిని నియమించడం బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బలహీన వర్గాలను బలమైన వర్గంగా గుర్తించే ఏకైక నాయకుడు చంద్రబాబేనని మరోసారి నిరూపించుకున్నారని తెలిపారు. బీసీ నాయకులకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం కల్పించడంలో తనకు తానే సాటి అని మరోసారి చాటి చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారి బీసీ వ్యక్తిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని తెలిపారు. డీజీపీగా బీసీ, పార్టీ అధ్యక్ష బాధ్యతలు బీసీ నాయకులకు ఇచ్చి బీసీల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఒక బీసీ నాయకునిగా సాటి బీసీ వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వ ధన్యవాదాలన్నారు.. ప్రధాన కార్యదర్శిగా కూటమి ప్రభుత్వ అంచనాలను అందుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

### పక్కా ప్రణాళికతో రహదారుల

# అభివృద్ధి పనులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొద్ది రోజుల్లో మహానాడు రోడ్డు నుంచి నిడమానూరు వరకు ఫ్లైఓవర్‌తో పాటు, తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు మొదలైతే విజయవాడలో ట్రాఫిక్ సమస్య మరింతగా పెరుగుతుంది. అలాగే ఆటోనగర్ లోకి లారీలు రావటం కష్టంగా మారుతుంది. అందుకని ఫ్లైఓవర్, మెట్రో కారిడార్ పనులు పూర్తి అయ్యే వరకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించి, వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోనున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలపారు. సోమవారం ఉదయం ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ లతో కలిసి ఆటోనగర్ లోని బల్లెం వారి వీధి, మహానాడు రోడ్, శక్తి కళ్యాణ మండపం రోడ్లు పరిశీలించారు.ఆ ప్రాంతాల్లో పర్యటించి చేపట్టాల్సిన రహదారుల అభివృద్ధి పనులతో పాటు లింక్ రోడ్లను పరిశీలించారు. ఈ రహదారుల్లోకి లారీలు అనుమతి ఇస్తే ట్రాఫిక్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా వుంటుందనుకున్నారు. అలాగే గన్నవరం వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా రామవరప్పాడు నుంచి ఎస్.ఎల్.వి గ్రాండ్ మీదు కేసరిపల్లి కి వెళ్లే రహదారిని పరిశీలించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న విజయవాడ నగర అవసరాలకు తగ్గట్లు దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులపై దృష్టిపెట్టిందని.. ఈ నేపథ్యంలో సమష్టి కృషితో పక్కా ప్రణాళికతో రహదారులతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.నగరంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రజలు సజావుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా ఇప్పటినుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారిస్తున్నట్లు పేర్కొన్నారు.. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరువరకు ఫ్లైఓవర్‌తో పాటు తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు పూర్తయితే విజయవాడ మరింత శరవేగంగా అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలవుతుందన్నారు.. ఈ పనులు పూర్తయ్యేలోపు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నట్లు వివరించారు.

## పెన్షన్లలో స్పౌజ్ కేటగిరీ కేటాయింపు

### కొత్తగా ప్రభుత్వ నిర్ణయం

స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో స్పౌజ్ కేటగిరీని కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం చేర్చింది. పెన్షన్ పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు ఈ కేటగిరీ కింద మరుసటి నెల నుంచే పెన్షన్ ఇవ్వనుంది. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15 వరకు గుర్తించిన 5,402 మందికి రేవు పెన్షన్ అందించనుంది. అలాగే వివిధ కారణాలతో 2 లేదా 3 నెలలు పెన్షన్ తీసుకోని 50వేల మందికీ రేవు మొత్తం పెన్షన్ ఇస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

# అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్.. అందుకే స్పేడెక్స్ ఆలస్యం



**స్పేడెక్స్ ప్రయోగం ఆలస్యంపై ఇస్రో చీఫ్ ఎస్.సోమ్‌నాథ్**

న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ ఏడాది చేపట్టిన చివరి ప్రయోగం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ స్పేడెక్స్ ప్రయోగం ) ఆలస్యానికి గల కారణాన్ని వివరించారు. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ వల్లే అనుకున్న సమయానికి జరగాల్సిన ప్రయోగానికి అంతరాయం కలిగినట్లు తెలిపారు. "అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాకెట్ వెళ్లాల్సిన అదే కక్ష్యలో ఇతర ఉపగ్రహాలు అనుసంధానం చెందడం వల్ల ఈ పరిస్థితికి దారితీసింది. దీంతో ప్రయోగం రెండు నిమిషాలు ఆలస్యం అయింది. 9.58 గంటలకు బదులుగా 10 గంటల 15 సెకన్లకు రీషెడ్యూల్ చేశాం" అని ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోమ్‌నాథ్ వెల్లడించారు. అయితే.. కక్ష్యలో ఇలా జరిగి ప్రయోగం ఆలస్యం కావడం ఇదే తొలిసారి కాదు. 2023లో చంద్రయాన్-3 మిషన్‌ను కూడా కొన్ని నిమిషాల పాటు వాయిదా వేయాల్సి వచ్చింది. స్టార్‌లింక్‌కు చెందిన కొన్ని ఉపగ్రహాలు ఈ దారిలో వస్తున్నట్లు ఇస్రోలోని నిపుణులు గుర్తించారు. ప్రస్తుతం స్టార్‌లింక్ సముదాయానికి చెందిన 7 వేల ఉపగ్రహాలు భూమి కక్ష్యలో దిగువ భాగంలో ఉన్నాయని తెలిపారు. చాలాకాలంగా ఈ భారీ నక్షత్రరాశులు అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతున్నాయని వివిధ అంతరిక్ష సంస్థల శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా.. అంతరిక్ష వ్యర్థాల కారణంగా ఉపగ్రహాలకు భారీ ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**నా కాళ్లు పట్టుకుంటే పనులు కావు:ఆసక్తిగా మారిన కేంద్ర మంత్రి హెచ్చరిక**

కాగా.. సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ-60 నింగిలోకి దూసుకెళ్లనుంది. స్పేడెక్స్ ప్రయోగం ద్వారా ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సీ-60 ప్రవేశపెట్టనుంది.

# మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి



- దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదిన నేత
- ఆర్థిక సంస్కరణల రూపశిల్పి
- ప్రపంచంతో పోటీపడేలా పునాది వేసిన నాయకులు
- దేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నేత
- ఆయన మృతి దేశానికి తీరని లోటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. "మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు.

ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. 2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగుతున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసింది: భట్టి విక్రమార్క**

మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు.

# మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు ఫైర్

- మన్మోహన్ సింగ్ మీద కాంగ్రెస్‌కు ఉన్న ప్రేమ ఏ పాటిదో
- సంతాప సభలో రాజకీయ ప్రసంగం ఎందుకని ప్రశ్నించిన శ్రీధర్ బాబు
- మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు రికార్డు నుండి తొలగించిన స్పీకర్..

తెలంగాణ బ్యూరోప్రతినిధి: పీవీ నరసింహా రావుకి భారత రత్న ఇచ్చింది పీఎం మోడీ అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపం నిర్వహించిన అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..



మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్డినెన్సు తెస్తే చించి అవమానించినది రాహుల్ గాంధీ అని అసెంబ్లీలో తెలి పారు. సంతాపంలో ఆయన కీర్తితో పాటు అవమానాలు కూడా చెప్పున్న రాహుల్ గాంధీ న్యూ ఇయర్ వేడుకలకు వెళ్ళారా..? లేదా..? అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. భక్తి శివుడి మీద చిత్తం చెప్పుల మీద అన్నట్టు ఉంది కాంగ్రెస్ వాళ్ళ పరిస్థితి అని అన్నారు. మన్మోహన్ సింగ్ సేవలు,



ఆర్థిక సంస్కరణలు దేశ ప్రజలు మర్చిపోరన్నారు. మన్మోహన్ సింగ్ చని పోయిన కొన్ని గంటల్లోనే ప్రధాని మోడీ అక్కడికి చేరు కున్నారన్నారు. స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు.

ఢిల్లీలో స్థలాన్ని కేటాయి స్తామని అయన కుటుంబ సభ్యులకు అధికారులు వెళ్లి చెప్పారన్నారు. పీవీ నరసింహా రావుకి ఢిల్లీలో స్థలం కేటాయించలేదని, భారత రత్న కూడా ఇవ్వలేదని తెలిపారు. సోనియా కుటుంబం పీవీ మీద కక్ష పెట్టుకున్నారన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి భారత రత్న ఇవ్వకపోతే బీజేపీ ఇచ్చిందన్నారు. మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్డినెన్సు కాపీలను చించి వేసింది రాహుల్ గాంధీ .. మన్మోహన్ సింగ్‌ను అవమానించారన్నారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్ కోసం రాహుల్ గాంధీ వియత్నాం వెళ్ళారట అన్నారు. మన్మోహన్ సింగ్ మీద కాంగ్రెస్‌కు ఉన్న ప్రేమ ఏ పాటిదో చెబుతున్నా అన్నారు. దీంతో మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను మంత్రి శ్రీధర్ బాబు తప్పు పట్టారు. సంతాప సభలో రాజకీయ ప్రసంగం ఎందుకు..? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. రికార్డు నుండి తొలగించాలని అనడంతో.. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు రికార్డు నుండి స్పీకర్ తొలగించారు.

# దయచేసి కేసీఆర్ ప్రస్తావన వద్దు

- సభలో హరీష్‌కు పొన్నం వినతి
- కేసీఆర్ నాయకత్వంలో పీవీకి భారతరత్న ఇవ్వాలని ఇదే అసెంబ్లీలో తీర్మానం
- కేంద్రం కూడా స్పందించి పీవీకి భారతరత్న ఇచ్చింది
- హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి అనూహ్యంగా ఎదిగారన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో పీవీకి భారతరత్న ఇవ్వాలని ఇదే అసెంబ్లీలో తీర్మానం చేశాం. కేంద్రం కూడా స్పందించి పీవీకి భారతరత్న ఇచ్చింది. హైదరాబాద్‌లో కేసీఆర్ పీవీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయనను మా పీవీగా, టీవీగా గౌరవించాం. కాంగ్రెస్ ఓటమికి సంస్కరణలే కారణమని ఏఐసీసీలో చర్చించినా మన్మోహన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ చించేసినా ప్రధానిగా ఆయన మాట్లాడలేదని తెలిపారు. దాదాపు రెండేళ్ల పాటు కేంద్ర మంత్రివర్గంలో కేసీఆర్ పనిచేశారని గుర్తు చేశారు. 2004లో కేంద్ర మంత్రివర్గంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమానికి ఎన్నోసార్లు ఎదురుదెబ్బలు తగిలినా అధైర్య పడొద్దని ప్రోత్సహించారన్నారు. కేంద్ర కేబినెట్ లో చేరాలని కేసీఆర్ ను మన్మోహన్ సింగ్ ఆహ్వానించారన్నారు.

కేంద్ర కేబినెట్ లో చేరాలని కేసీఆర్ ను మన్మోహన్ సింగ్ ఆహ్వానించారన్నారు. నేను మంత్రి పదవుల కోసం ఢిల్లీకి రాలేదు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీకి వచ్చామని కేసీఆర్ అన్నారని తెలిపారు. యూపీఏ సమావేశంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ కూడా మాట్లాడుతూ మేము తెలంగాణ తప్పకుండా ఏర్పాటు చేస్తామని, మీరు కేంద్రంలో చేరాలని కేసీఆర్ ను కోరారని హరీష్ రావు తెలిపారు. ఆయన ఆహ్వానాన్ని స్వీకరించి కేసీఆర్ చేరారని గుర్తుచేశారు.కాగా.. అసెంబ్లీలో హరీష్ రావు మాటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అంటే గౌరవం కాదనడం లేదు.. కేసీఆర్ గురించి ఎందుకు అధ్యక్ష అన్నారు. దేశిని చినమల్లయ్యకి ప్రొ. జయశంకర్ కి ఏం గౌరవం దక్కింది అనేది చర్చ జరగాలా..? మన్మోహన్ సింగ్ సంతాప సభలో ఇవన్నీ ఎందుకీ అధ్యక్ష



అన్నారు. సంతాప సభలో ఇవన్నీ చెప్పడానికి సందర్భం కాదన్నారు. దయచేసి మన్మోహన్ సింగ్ సంతాప సభ గురించి చర్చిస్తే మేలనే అసెంబ్లీలో రెండు చేతులు జోడించి తెలిపారు. మనం వాగ్దానాలు లేదంటే జరిగినటు వంటి మాటలు కాదు.. ఇవాళ మన్మోహన్ సింగ్ సంతాప సభ దాని గురించి మాట్లాడితే బాగుంటుందని సభలో తెలిపారు.

# సీఎం రేవంత్ ఎందుకు గొప్పో?

- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన బండి సంజయ్
- ఇచ్చిన హామీలను అమలు చేయనందుకా ఎని ఎద్దేవా

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు



14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ(సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చేడిందని ఆరోపించారు.

# మౌనముని కాదు.. సంక్షేమ సారథి

**అసెంబ్లీలో మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై మంత్రి సీతక్క**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రముఖ తెలుగు కవి గుర్రం జాషువా రాసిన కవిత పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ కు చక్కగా సరిపోతుంది అని మంత్రి సీతక్క అన్నారు. భౌతికంగా మన్మోహన్ సింగ్ మన మధ్య లేకపో యినా..ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయి అన్నారు. సోమవారం అసెంబ్లీలో సీతక్క మాట్లాడారు. సంక్షేమ స్వాప్నికుడిగా ఆయన పేరు పదిలంగా ఉంటుంది. త్యాగాల సన్నిధి, సంక్షేమ సారథిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాలను సమోన్నతంగా నిలపడంలో మన్మోహన్ సింగ్ గారు అమోఘమైన కృషి చేసారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహరావు విప్లవాత్మక సంస్కరణల వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని యూపీఏ చైర్ పర్సన్ సోనియమ్మ సారథ్యంలో సంక్షేమ చట్టాలు, సామాజిక న్యాయ విధానాలను అమలు పరిచారు. హక్కుల ఆధారిత అభివృద్ధి విధానాన్ని అవలంభించారు. దేశ చరిత్రలో మైలు రాళ్ళుగా నిలిచిపోయే పరిపాలన సంస్కరణలను, సంక్షే మ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారిది. 60 ఏండ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రధాని హోదాలో ఎలాంటి అవరోధాలు లేకుండా చేసి ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిన మన్మోహన్ సింగ్కు యావత్ తెలంగాణ ప్రణమిల్లి నివాళ్లు అర్పిస్తుంది అన్నారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం అయిన సంక్షేమానికి చట్ట బద్ధత, సామాన్యులకు చట్టపరమైన హక్కులు కల్పించిన ఆర్థిక రూప శిల్పి మన్మోహన్ సింగ్. సంక్షేమ పథ కాలు ఆయా ప్రభుత్వాల దయా దాక్షిణ్యాల మీద కాకుండా సంక్షేమ పథ కాలు ప్రజలకు హక్కుగా దక్కాలని చట్టాలు చేసి, చట్టబద్ధత కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ ది సంక్షేమ పథకాలకు చట్టబద్ధత కల్పించిన మూలాన... కేంద్రంలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారినా...మన్మోహన్ సింగ్ నాటి సంక్షేమ పథకాలే నేటికీ పవిత్ర యజ్ఞంలా అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. పేదలకు అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ ఆయన ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాయి. పేదల సంక్షేమం యజ్ఞంలానిరాటంకంగా సాగాలని ప్రతి సంక్షేమ పథకానికి చట్ట బద్ధత కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కుతుంది అని మంత్రి పేర్కొన్నారు.

# ఈడీ అత్యుత్సాహం

- ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది.. దానిలో ఏమి అనుమానం లేదు
- కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది..దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టు లో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండ ిపడ్డారు. నేను ఎఫ్ఐఆర్ ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమా వేశం పెట్టారు.. పీవీని కూడా గౌరవించాలన్నారు. పీవీకి కూడా న్యాయం జరిగే దాకా కొట్లాడతామన్నారు. 2025 సంవత్సరంలో కమిటీలు ఉంటాయి, సంస్థాగత నిర్మాణం ఉంటుందన్నారు. సభ్యత నమోదు ఉంటుందన్నారు. అధ్యక్షుడు ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ పై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభు త్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అందుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. పనికి మాలిన కేస్ లు పెడుతున్నారని మండిపడ్డారు కేటీఆర్. అక్రమ కేస్‌లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొదటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమీషన్ ని అడగండి అన్నారు. రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగలేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని కేటీఆర్ గుర్తుచేశారు.

# మన్మోహన్ సింగ్ మరణంపై కాంగ్రెస్ రాజకీయం

- ఆయన మరణం దేశానికి తీరని లోటు
- మాజీ ప్రధాని చేసిన సేవలు ఎవరు మరిచి పోరు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆయనను కలిసే అవకాశం తనకు దక్కిందని తెలిపారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలు ఎవరు మరిచి పోరు.. కాంగ్రెస్ రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం దురదృష్టకరం, సంస్కార హీనమని విమర్శించారు. వాజ్ పెయి అంత్యక్రియలు ఎలా జరిగాయో.. అలానే మన్మోహన్ సింగ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.. ఆ బాధ్యతలను అమిత్ షా కి అప్పగించారని తెలిపారు. అంతేకాకుండా.. స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతి విషయాన్ని రాజకీయం చేయాలని అనుకోవడం.. బోర్ల పడడం పరిపాటి అయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ కుటుంబం మొదటి నుండి.. ఆ కుటుంబానికి చెందని వారు ప్రధాని అయినా, రాష్ట్రపతి అయిన అవమానించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తుందని ఆరోపించారు. మన్మోహన్ సింగ్‌ను ఎన్ని సార్లు అవమానించి అగౌరవ పరిచారోనని పేర్కొన్నారు. ఆర్డినెన్సును చింపిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు దొంగ ప్రేమను ఒలక బోస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ అహంకారపూరిత దివాలాకోరు తనాన్ని దేశ మేధావులు ఖండిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మన్మోహన్ సింగ్ గౌరవార్థం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించారని తెలిపారు. 2జి కుంభకోణానికి కారణం మన్మోహన్ సింగ్ ఆలోచనలకి విరుద్ధంగా సోనియా వ్యవహరించడమేనని పేర్కొన్నారు.

తమ కనుసన్నల్లో పని చేయాలని భావనతో సోనియా, రాహుల్ ఉండే వారని.. బలవంతంగా సంతకాలు పెట్టించారని కిషన్ రెడ్డి తెలిపారు. సోనియా, రాహుల్‌లు షాడో పీఎంలుగా వ్యవహరించారని అన్నారు. కుంభకోణాలన్నింటికి కారణం సోనియా గాంధీ.. కానీ మన్మోహన్ సింగ్‌కి అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. పీవీ నరసింహా రావును కాంగ్రెస్ ఎలా అవమానించిందో అందరికీ తెలుసని అన్నారు. ఒక కాంగ్రెస్ నేతకు దక్కిన గౌరవాన్ని కూడా ఆయనకి ఇవ్వలేదు.. ఏఐసీసీ కార్యాలయంలోకి ఆయన పార్థివ శరీరాన్ని రానివ్వలేదు.. ఆఫీస్‌కు తాళాలు వేశారని కిషన్ రెడ్డి తెలిపారు. అంత్యక్రియలు ఢిల్లీలో జరపనీయలేదు.. బలవంతంగా హైదరాబాద్‌కు పంపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలు పీవీకి స్మారక కేంద్రం ఏర్పాటు చేయలేదని అన్నారు. 2015లో మోడీ ప్రభుత్వం ఢిల్లీలో పీవీ స్మారక కేంద్రంను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రధాన మంత్రుల సంగ్రహాలయాన్ని మోడీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నడూ క్షమించరని కిషన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో రగిలిన బిసి ఉద్యమం

- ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు
- నాలుగు నెలల్లో.. గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. ఎగిసి పడుతున్న బిసిల ఉద్యమం
- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవి నాయకత్వం
- తెలంగాణ గడ్డపై ఎగుస్తున్న బీసీల పోరాటం
- కుల గణన సాధనలో కీలకపాత్ర
- ఎం.ఎస్.ఎం.ఇ పాలసీలో బీసీల ప్రస్తావన
- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై పోరాటానికి కార్యాచరణ ప్రణాళిక
- స్వచ్ఛందంగా కలిసి వస్తున్న అన్ని వర్గాలు
- రాజకీయ పార్టీల నుండి మొదలు స్వచ్ఛంద సంస్థల వరకు బీసీ ఉద్యమంలో మమేకం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పోరాటాలకు చిరునామా తెలంగాణ, ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ, అణచివేతపై తిరుగు బావుటా తెలంగాణ, తెలంగాణ గడ్డ పై నేడు బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తోంది. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం బీసీ ఉద్యమానికి బీసీల రాజ్యాధికారానికి లక్ష్యంగా ఎన్నో సంఘాలు సంస్థలు పార్టీల నేతలు నేడు పోరాటాలు చేస్తున్నాయి తెలంగాణలోనే బీసీ ఉద్యమ సంస్థలకు సంఘాలకు మూస ధోరణిఅంశాల పై పోరాటాల వీడి కులగణన ఎమ్మెస్ ఈఎంఈ ,డబ్ల్యూఎస్ రిజర్వేషన్ వంటి అంశాలపై దిశా నిర్దేశం చేసి కులగణన సాధించి నేడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. ఈ దిశగా ప్రయాణిస్తోంది బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ టి. చిరంజీవులు. తాను పదవిలో ఉన్నప్పుడు బీసీలకు జరుగుతున్న అన్యాయంలపై నొప్పిని పంటి బిగువనా భరించి, ఉద్యోగం నుంచి రిటైర్ అయిన తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణలోకి ప్రత్యక్షంగా దిగాడు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్థాపించి ఒకవైపు ప్రత్యక్షంగా బీసీ పోరాటాలు చేస్తూ మరోవైపు బీసీ సంఘాలకు, సంస్థలకు, బీసీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. దీనికి అన్ని వర్గాల నుండి అనూహ్యస్పందన లభిస్తుంది.13 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన బత్తుల సిద్దేశ్వర్ పటేల్, గత పది సంవత్సరాలుగా నిరంతరం బీసీల చైతన్య కోసం పనిచేస్తూ బీసీల కోసం పోరాటం చేస్తున్న చామకూర రాజు కె.వి గౌడ్, దేశంలోని అన్ని యూనివర్సిటీలలో బలమైన ఓబీసీ విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో సైతం సంచార జాతుల్లో చైతన్య ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఒంటెద్దు నరేందర్, పారిశ్రామికవేత్తలను వ్యాపారవేత్తలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నా దాసరి కిరణ్ కుమార్ భాగస్వామ్యంతో కలిసి చేతుల బీసీలతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని చేసేందుకు కసరత్తులు చేస్తున్నారు మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు. వెయ్యి యోజనాల దూరమైన ఒక్క అడుగుతో ప్రారంభమౌవుతుందని నానుడి. బీసీల రాజ్యాధికారం సాధనే అంతిమ లక్ష్యంగా ఆవిర్భవించిన బిసి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ తొలి సమావేశం 30 -7 -2024 హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్లో జరిగింది.

నిరంతర కార్యక్రమాలు చేస్తూ 11-11 -2024 ఢిల్లీలో రాజ్యాంగ క్లబ్లో సమావేశం, 12 -12 -20 24 జంతర్ మంతర్ వద్ద ధర్నా వరకు కొనసాగింది. ఈ మధ్యలో హైదరాబాద్ లోని హొటల్ మనోహర్ బేగంపేటలో తేదీ 8 -9 -2024 సమావేశం, కినారా హొటల్ హబ్సిగూడలో 5 -10 -2024న, 16 -10 -2024 తేదీలలో సమావేశం నిర్వహించడం జరిగింది. అలాగే 25 -8 -2024 వరంగల్ కాజీపేటలో, పెద్దపల్లిలో 3 -11 -24, మిర్యాలగూడలో 4-11-24న, భూపాలపల్లిలో 1-12-24న, 10 -9 -24 ఆర్మూర్లో మరియు మహబూబ్ నగర్ లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయం, బిసి లపై జరుగుతున్న అణచివేతను వివరించారు. అంతేకాకుండా వివిధ బీసీ సంఘాలు నిర్వహించిన మరిన్ని సమావేశాలలో కూడా పాల్గొని బీసీలకు రాజకీయ పార్టీలు చేస్తున్న అన్యాయాలను అణిచివేతలను వివరించడం జరిగింది. అనేక సమావేశాలలో పాల్గొనటమే కాకుండా సోషల్ మీడియా ద్వారా అనేక వీడియోలు, టీవీ చర్చ కార్యక్రమాలు, వివిధ దినపత్రికలలో వ్యాసాల ద్వారా బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ బీసీ భావజాలం వ్యాప్తికి, బీసీల చైతన్యమునకు కృషి చేయడమైనది. బిసి కమిషన్ మరియు డెడికేటెడ్ కమిషన్ లకు కుల గణనపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రారంభించిన నాలుగు నెలల కాలంలోనే గల్లి నుంచి ఢిల్లీ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అనేక విషయాలలో విజయాలు సాధించారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. తాజ్ కృష్ణ లో చారిత్రాత్మక సదస్సు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10వ 2024 తేదీన తెలంగాణ రాష్ట్రంలో సమగ్రకుల సర్వేకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు నవంబర్ లో కులగణన చేపట్టింది. దీనికి ముఖ్య కారణం, జూలై 30, 2024 న తాజ్ కృష్ణ హోటల్లో జరిగిన సమా



వేశం. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 15న 150 కోట్లు కేటాయిస్తూ జీవో ఇచ్చి తర్వాత ఎలాంటి పురోగతి లేని సందర్భంలో తాజ్ కృష్ణ హోటల్‌లో జరిపిన సమావేశం తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలలో కులగణన ఆవశ్యకత గురించి వివరించి కదలిక తేవడంతో పాటు బీసీ నేతలలో చైతన్యం నింపింది. ఆ తర్వాత అన్ని సంఘాలు కలిసి చేసిన పోరాటాల ఫలితం ఈరోజు తెలంగాణలో సమగ్ర కులగణన. 2. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పై అవగాహన: కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తీసుకొచ్చిన 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్, కేంద్రంలో జనవరి 2019 నుంచి అమలులో ఉండగా రాష్ట్రంలో 2021 నుండి అమలులోకి వచ్చినాయి. ఈ రిజర్వేషన్ల వలన బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పత్రికలలో సోషల్ మీడియాలో విస్తృతముగా ప్రచారం చేయడం వలన ఈరోజు తెలంగాణ రాష్ట్రమంతట ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని చర్చ జరుగుతోంది. ఇది రాబోయే కాలంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లపై ఉద్యమాలకు కూడా దారి తీసే అవకాశం ఉంది. 3. ఎం.ఎస్.ఎం.ఈ పాలసీపై పోరాటం.

రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ అండ్ కామర్స్ జీవో ఎంఎస్ నెంబర్ 16 తేదీ 18 -9 -20 24 ద్వారా తీసుకువచ్చిన ఎం.ఎస్.ఎం.ఈ పాలసీలో బీసీల ప్రస్తావన లేదు. ఈ విషయంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా, బీసి ఇంటెలెక్చువల్స్ తో సమావేశం నిర్వహించి ఎం.ఎస్.ఎం.ఈ పాలసీలొ బీసీల అభ్యున్నతికి తగు సూచనలు ఇవ్వాలని కోరుతూ బిసి వెల్ఫేర్ మెమో 2872 కె 30. 11. 2024 ద్వారా ఒక కమిటీని నియమించటం జరిగింది .ఈ కమిటీలో ఇంటలెక్చువల్ ఫోరం నుంచి చైర్మన్ చిరంజీవులును ఒక సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ కమిటీ రెకమండేషన్ల ద్వారా రాబోయే కాలంలో ఎం.ఎస్.ఎం.ఈ పాలసీ లో తగు సవరణలు జరగటం తథ్యం. 4. రాబోయే జనాభా లెక్కల( సెన్సెస్) లో కుల గణన - కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే సెన్సెస్ లో కుల గణన చేయాలని, వచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఓబీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఢిల్లీలో రాజ్యాంగ క్లబ్ లో సెమినారు అలాగే, జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరిగింది. అనంతరం తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఢిల్లీ బాట పట్టినవి. 5.జీవో 29 పై పోరాటం - రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షలో మెయిన్ పరీక్షకు క్వాలిఫై అయ్యే అభ్యర్థుల ఎంపిక విధానంపై తీసుకొచ్చిన జీవో 29 వలన బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తేది 21 -10 -20 24వ తేదీన గవర్నర్ ను కలిసి మెమోరాండం సమర్పించడం జరిగింది. 6. ఆమరణ నిరాహార దీక్ష బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యుడైన బత్తుల సిద్దేశ్వరులు 13 రోజులపాటు తేదీ 25-8-2024 నుంచి సెప్టెంబర్ 5, 2024 వరకు ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది .రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్లతో చేసిన ఈ ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది.పై చర్యల ద్వారా తెలంగాణలో బీసీ వాదం గ్రామాలకు పాకుతుంది. ఒక నిశ్శబ్ద విప్లవానికి బీసీ ఇంటలెక్షన్ ఫోరం నాంది పలికింది. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో జనరల్ కేటగిరి స్థానాలలో కూడా బీసీలు నిలబడి పోటీ చేసే ఆత్మ ధైర్యం స్థైర్యాన్ని తీసుకు రావడం జరిగింది. అలాగే టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా పోటీ చేయించేందుకు వ్యూహ చేస్తున్నారు. రాబోయే కాలంలో బీసీలు మరింత సంఘటితమై, చైతన్యవంతులై రాజ్యాధికారాన్ని దక్కించుకోవడానికి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో చైతన్య సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. లక్ష మంది బీసీలకు ఉచిత రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి, బీసీ రాజకీయ చైతన్య విస్ఫోటనం తెచ్చేదిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
31 డిసెంబర్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

మనమంతా త్వరలో 2025 నూతన సంవత్సరం లోకి అడుగిడబోతున్నాం, అంటే గత సంవత్సరం తాలూకు చేదు అనుభవాలు,నిరాశాజనకమైన ఫలితాలకు మనమంతా స్వస్తి చెప్పి కొంగొత్త ఆశలతో, ఆకాంక్షలతో,ఒక ఆశావాద దృక్పథంతో సరికొత్త లక్ష్యాలతో ఈ నూతన సంవత్సరం (202)కి స్వాగతం పలుకబోతున్నాం అన్న మాట.అయితే ఈ నూతన సంవత్సరం వేడుకల విషయంలో నేటి యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే అత్యుత్సహంతో,అంబరాన్ని అంటిన ఆనందంతో వివేకాన్ని మరచి అతిగా మద్యం సేవించి వేళకాని వేళల్లో పార్టీలు చేసుకుంటూ,అర్ధరాత్రి వేళ మోటార్ బైక్ లపై అత్యంత వేగంతో వెళుతూ ప్రమాదాల బారినపడి,అపశృతులు కొనితెచ్చుకుంటూ ఈ నూతన సంవత్సర వేడుకలను ఒక చేదు అనుభవంలా, ఒక మరచిపోలేని కాళరాత్రిలా మార్చుకోకూడదు.ముఖ్యంగా నేటి యువత ఒక్క విషయం ఆలోచిం చుకోవాలి,మీ మీద గంపెడు ఆశలు పెట్టుకున్న మీ తల్లిదండ్రుల ఆశలను అడి ఆశలు చేసేలా,వారికి గర్భశోకం మిగిల్చేలా ఎలాంటి పరిస్థితుల్లో మీరు వ్యవ హరించకూడదు. ఎందుకంటే దేవుడు ప్రసాదించిన ఈ మానవ జన్మను, ఒకే ఒక జీవితాన్ని ఉన్నంతలో ప్రశాంతంగా గడుపుతూ,బాధ్యతాయుతమైన రీతిలో వ్యవహారిస్తూ సుఖమయం చేసుకోవాలి గాని ఎలాంటి పరిస్థితుల్లో దుఖభరితం

## కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

చేసుకోకూడదు. ముఖ్యంగా మన జీవితం అనేది ఒక స్వల్ప కాలం మాత్రమే, కళ్ళు మూసి తెరిచేలోగా కాలం గడిచిపోతుంటుంది,హరించుకొని పోతుంటుం ది. అలాంటి ఎంతో అమూలమైన కాలాన్ని ఒడిసిపట్టుకొని అత్యంత జాగ్రత్తగా మన జీవిత నౌకను ముందుకు నడిపించే గురుతర బాధ్యత నేటి యువత పై ఎంతైనా వుంది. అలాకాకుండా విచ్చలవిడిగా వ్యవహారిస్తూ చెడు స్నేహలను పెంచి పోషిస్తూ అనవసరంగా చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవి తాలను చేజేతులారా పాడుచేసుకుంటే మాత్రం సాక్షాత్తు ఆ భగవంతుడు కూడా మిమ్మల్ని కాపాడలేడు. అదే విధంగా గతంలో అనేక సందర్భాలలో ఈ నూతన సంవత్సరాల వేడుకల సమయాన యువత హద్దుమీరి వ్యవహరించి అతివేగంతో మోటారు బైక్‌లలో, కార్లలో ప్రయాణిస్తూ మృత్యువాత పడిన సందర్భాలు కూడా కోకొల్లలుగా వున్నాయి.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వేగం పులకరిస్తుంది కానీ చంపుతుంది అనే నీతి సూత్రాన్ని నేటి యువత వంటబట్టించుకోని మరీ తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలి. అంతేగాని క్షణికావేశంతో, అత్యుత్సహంతో, అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే మాత్రం అందుకు నేటి యు వత భారీ మూల్యం చెల్లించక తప్పదు కాక తప్పదు.

ఏదిఏమైన రాబోయే నూతన సంవత్సరం (2025) మనందరి జీవితాల్లో కమ్ము కున్న కారు చీకట్లను తొలగించి నూతన వెలుగులు,జిలుగులు ప్రసరించేలా మన జీవితాలు సరికొత్త ఆశలు,ఆకాంక్షలతో, ఒక ఆశావాద దృక్పథంతో ముందుకు సాగేలా ఆ సర్వేశ్వరుడు మనందరిపై అనంత కరుణ,కృప, కటాక్షాలు కురిపించాలని మనసా,వాచ,కర్మణ ఈ ప్రత్యేక సందర్భంగా హృదయపూర్వకం గా కోరుకుందాం. ఏమైనా ' భవిష్యత్ మీదే ఎప్పుడు నా నిఘా ఉంటుంది ఇవాళ కంటే రేపే ఎంతో బాగుంటుందను కుంటాను నేను ' అనే అభ్యుదయ రచయిత శ్రీ శ్రీ మాట రేపటి వైపు చూసినప్పుడల్లా మనకు వినిపిస్తూ ఉంటుంది, కొత్త నూతనోత్తేజాన్ని ఇస్తూనే ఉంటుంది అనే మాట జగమెరిగిన సత్యం. అన్నింటికి మించి తెలిసో తెలి యకో గత సంవత్సరం మనం చేసిన తప్పిదాలు, పొరపాట్లు, తీసుకున్న అనా లోచిత నిర్ణయాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దు కొని 2025 సంవత్సరం లోకి మనమంతా ఎనలేని భరోసాతో,అంతులేని ఆత్మ విశ్వాసంతో అడుగు పెట్టడమే కాదు,ఆ సర్వేశ్వరుని అనంతకోటి ఆశీస్సులు మనపై బాగా ప్రసరిం చి అఖండ విజయాలు మన ఇంటి తలుపు తట్టాలని మనమంతా మనస్ఫూర్తి గా కోరుకుందాం.జయ జయహో రాబోయే నూతన సంవత్సరం (2025 ) కు!

# మారని రష్యా, ఇజ్రాయెల్ వైఖరి

■ ఇరుదేశాల అధినేతలూ సృష్టిస్తున్న మారణ హెూమం ■ గాజాలో మృతి చెందుతున్న పసివాళ్లు, మహిళలు ■ ఆసుపత్రుల పై కూడా దాడి చేయడం హేయమైన చర్య ■ క్రిస్మస్ రోజే దాడి చేయడం ఊహించని పరిణామం ■ పసి వాళ్ళు ఏమి పాపం చేశారని అని ప్రశ్నిస్తే జవాబు దొరకదు ■ మానవతా దృక్పధం తో నడచుకొని, రాజీ ప్రతిపాదన ఎన్నటికి

కనుమ ఎల్లారెడ్డి
93915 23027

రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ నేత నెతన్యాహు మరణాహెూమం సృష్టిస్తున్నారు. అటు ఉక్రైన్, ఇటు గాజ చిగురుటాకుల వణికి పోతున్నాయి. గాజలో పసి పిల్లల మరణాలు కళ్ళ నీళ్ళు తెప్పిస్తున్నాయి. ఉక్రైన్ లో కూడా అంతే. కాకపోతే గాజ కంటే కొంచెం ఉక్రైన్ మేలేమో. పుతిన్ మరీ తెగబడుతున్నాడు. కరుణామయుని జన్మ దినం రోజు కూడా ఉక్రైన్ పై దాడి చేయడం అతని మారణాహెూమానికి పరాకాష్ట.

ఇక ఇజ్రాయెల్ అయితే కన్ను మిన్ను గానక, పసిపిల్లలు అని చూడక రెచ్చిపోతోంది. గాజలో దాదాపు 15,000 వేల మంది పిల్లలు మృతి చెందడం ఆవేదన కలిగిస్తోంది. వాళ్ళు ఏమి పాపం చేశారని అని ప్రశ్నిస్తే జవాబు దొరకని ఇజ్రాయెల్ మౌనంగా ఉంది. ఇజ్రాయెల్ అప్పటికి ఇప్పటికీ చెబుతున్నది ఒక్కటే. హమాస్ చెరలో ఉన్న మా పౌరులను విడుదల చేయాలని, కాని హమాస్ ఆ విధంగా ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే నేతన్యాహు హమాస్‌ను అంతం చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాడు. ఒక వేళ హమాస్ ఇజ్రాయెల్ పౌరు లను విడుదల చేసినా, మా అంతానికి నెతన్యాహు పూనుకుంటాడు. ఇదే ఇద్దరి మధ్య ప్రధాన అవరోధంగా ఉంది. ఇక్కడ హమాస్ ఆలోచన చేయాలి. పసి పిల్లలను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో నడచుకోవాలి. రాజీ ప్రతిపాదన చేయాలి.పౌరులను విడుదల చేస్తాం, మా అభివృద్ధికి, మనుగడకు భరోసా ఇవ్వాలని, మా సంక్షేమం కొరకు చర్యలు తీసుకోవాలని కొరవచ్చు. కాని ఇజ్రాయెల్ ఇవి ఒప్పుకోదు. మొండిగా ముందుకు పోతుంది తమ దాడిలో పిల్లలు మరణిస్తున్నారా అని చూడదు. ఎక్కడ పడితే అక్కడ దాడులు చేస్తోంది. ఆసుపత్రులపై కూడా దాడి చేయడం హెయం. నేతన్యాహు మారాలి. జీసెస్ నడ యాడిన ప్రాంతంలో ఒక రాజీ మార్గం తీసుకు రావాలి.శాంతి బాట పట్టాలి. కాని నెతన్యాహు మాత్రం హమాస్ ను మట్టు పెట్టే పట్టు వీడటం లేదు. ఇప్పటికే దాదాపు 45వేల పాలస్తినీయులు మరణించడం కంట తడి పెట్టించడమే జరుగుతోంది. పిల్లలు మరణించడం పలువురిని వేదిస్తోంది. వారు ఆడుకునే ప్రాయంలో బిక్కు, బిక్కు మంటూ చూస్తున్నారు. ఏ పాపం తెలియని వాళ్లపై కరుణ చూపించాల్సిన బాధ్యత ఇజ్రాయెల్ పై ఉంది. ఇక రష్యా, ఉక్రైన్ పై చేస్తున్న దాడి తీవ్ర రూపం దాలుస్తోంది. క్రిస్మస్ రోజే ఉక్రైన్ పై దాడి చేయడం ఊహించని పరిణామం. పండుగ అని కూడా పుతిన్ చూడలేదు. ఎంతోమంది ఉక్రైన్ పౌరులు క్రిస్మస్ రోజు గాయపడ్డారో తెలియడం లేదు. ఒక ప్రక్క పోప్ సందేశం నీరు గారి పోతోంది. విశ్వమానవాళి కి ప్రేమ పంచిన కరుణామయుడు యేసు బోధనలు, ఆయన చూపిన మార్గంలో అందరూ నడచుకోవాలి.

సఖ్యత, సహకార ధోరణి దేశాలు అలవర్చుకోవాలి. సౌభాతృత్వంతో మసలుకోవాలి అనేది పోప్ సందేశం. ఈ సందేశాలు ఏవి రష్యా



కు కాని, ఇజ్రాయెల్ కు కాని, ఉక్రైన్ కు కాని పట్టడం లేదు దాడులు, ప్రతి దాడులతో రెచ్చిపోతున్నాయి. శాంతిని కాంక్షించే ఐక్యరాజ్య సమితి చేష్టలుడిగి చూస్తోంది. దేశాల పట్ల కఠిన నిర్ణయాలు అది తీసుకోలేక పోతోంది. శాంతి కోసమే అది ఆవిర్భవించింది, దాని లక్ష్యం నెరవేరడం లేదు. ఇక ఎందుకు ఐక్య రాజ్యం అనే ప్రశ్న ఉదయిస్తోంది.అగ్రరాజ్యం ఉక్రైన్ కు, ఇజ్రాయెల్ కు సహాయం చేయుట మానుకోవాలి. వాటికి సహాయం చేసే బదులు దాడులు వద్దని చర్చలు జరుపుట మేలు కదా. ఐక్యరాజ్య సమితి కఠిన నిర్ణయం తీసుకుంటే మద్దతు ఇవ్వాలి. లేకుంటే ఐక్యం అనే పదానికి అర్థం ఉండదు. ఇప్పటికే రష్యా, ఉక్రైన్, పాలస్తిన నష్టాన్ని చవిచూస్తున్నాయి. అభివృద్ధి, పౌరుల సంక్షేమం ఎవరికీ పట్టని విధంగా ఉంది. ఇలా ఎన్నేళ్ళు సాగుతుందో చెప్పడం కష్టం.దేశాలను శాసించే అగ్ర రాజ్యం తన వైఖరిని ప్రకటించి, అందరికీ ఆమోదమైన మార్గం ప్రస్తావనకు తేవాలి. ఏ దేశ భద్రతకు ఇబ్బంది లేకుండా అన్ని దేశాలను సమ దృష్టితో చూడాలి. ముఖ్యంగా భద్రతా మండలి లోని ఐదు శాశ్వత సభ్య దేశాలు ఒక చోట సమావేశమై స్నేహ పూర్వక వాతావరణం సృష్టించాలి. ఇక్కడ రాజకీయాలు పనికి రావు. రాజకీయాలు ప్రక్కన పెట్టి దేశ నేతలు నిర్ణయాలు తీసుకోవాలి .ప్రపంచ శాంతికి ఐదు దేశాల నేతలు ఒక్కటిగా చేతులు కలపాలి. విశ్వం శాంతిగా ఉండాలి అనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి.ఆ ఐదు దేశాలు ఒక్కటిగా ఉంటే ఇక యుద్ధలే ఉండవు. వివిధ దేశాల పౌరులు సంతోషిస్తారు. యుద్ధాలు, దాడులు, కాల్పులు లేని విశ్వాన్ని మనం కోరుకుందాం.

# యువశక్తితోనే భారత సుస్థిర ప్రగతి పరుగులు

■ ఉజ్వల భవిష్యత్తు భారతానికి వారసులు ■ యువత తక్షణ అవసరం విద్య, సమృద్ధి సాంకేతిక నైపుణ్యాలు ■ కరోనా తదుపరి ఆర్థికంగా నష్టపోయిన నిరుపేదలు ■ దీంతో ప్రపంచమంతా పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ■ ఉద్యోగ, ఉపాధుల కల్పన లేక సబ్సిడీ పథకాలే ఆధారాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

భారతదేశ జనాభా నేడు 145 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని "యువ భారత్" అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14 ఏండ్ల లోపు జనాభా 24%, 25 ఏండ్ల లోపు జనాభా 50%, 35 ఏండ్ల లోపు జనాభా 65% నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్కు మాత్రమే స్వంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన య-ువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవ సరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచి పోరాదు.

**ఆర్థిక అసమానతలు పెరుగుతున్న వేళ:** కరోనా విపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతో పాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానవతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్న వేళ 2025 సంవత్సరం అయినా మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అందించాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటు మధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడం కూడా కొంత కలవరపెడుతున్నది. వేతకాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగి పోతున్నారు. రానున్న ఫిబ్రవరి-2025 కేంద్ర బడ్జెట్లోనైనా కొంత ఉపశమనం లభిస్తుందని పేదలు, సంపన్న వర్గాలు ఆశ పడుతున్నాయి. 2025లో తీసుకోవలసిన ఆర్థిక చర్యల్లో కొన్నింటిని గుర్తించి ప్రాధాన్యతాక్రమంలో సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సమతుల్యత పాటిస్తూ ఆశావహ అడుగులు వేయాలని నిపుణులు కోరుతున్నారు.

**ఉద్యోగ, ఉపాధుల కల్పన ఆధార సబ్సిడీ పథకాలు:** నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థిక వెసులుబాటు లేదా సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగక పోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30 శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానా లు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంలో పాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి.



**నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేయాలి:** యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనే రేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడడం మరువరాదు. ఢిల్లీలో కెజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాల విద్య సదుపాయాల పెంపులో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ఆప్ పార్టీకి లబ్ధిని చేకూరడం కూడా చూస్తున్నాం.

**యువతలో నైపుణ్య వికాసానికి ప్రాధాన్యం:** విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామకాలకు అర్హత కాదు. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరం అవుతున్నది. నాణ్యమైన విద్య అందిస్తూనే నైపుణ్య వికాస శిక్షణలు సమాంతరంగా ఏకకాలంలో కొనసాగాలి. నైపుణ్య శిక్షణకు అవసరమైన కేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాలయువతకు నైపుణ్య విద్య అందించడం జరగాలి. ఉద్యోగ కల్పన ఆధార విద్యా సంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు/మెడికల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే దేశ విదేశీ వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. ప్లంబర్లు, ఎలక్ట్రీఫికేషన్, కార్పెంటరీ లాంటి రంగాల్లో యువతకు తగు శిక్షణ కేంద్రాల ద్వారా అవసర నైపుణ్య విద్యను కల్పించాలి. నైపుణ్య వికసిక విద్య పూర్తి చేసిన భారతీయ యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఇలా నిరుద్యోగం తగ్గితే దేశాభివృద్ధిలో యువశక్తి భాగస్వామ్యం పెరిగి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతం నిలుస్తుందని విశ్వసించాలి.

# దశాబ్దాల క్షీణత దిశగా మన రూపాయి

■ డాలర్ తో పోలీస్తే 85.48 స్థాయికి పతనం ఆందోళనకరం ■ అతి త్వరలో 86 మార్కు దాటుతుందంటున్న నిపుణులు ■ డీమోనిటైజేషన్ తరహా ఆర్థిక చర్యలే ఇందుకు కారణం ■ యుక్రేన్-రష్యా యుద్ధం ద్వారా పెరిగిన వాణిజ్య లోటు ■ ఇది పూడ్చుకునే క్రమంలో ధరలపెంపుతో రూపాయిపై భారం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

భారతీయ రూపాయి, ఒకప్పుడు స్థిరమైన కరెన్సీగా, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది.కానీ, ఈ కరెన్సీ గత దశాబ్ద కాలంలో స్థిరంగా క్షీణిస్తోంది.రూపాయి డాలర్తో పోలీస్తే 85.48 స్థాయికి పతనం చెందింది. ఇది అతి త్వరలో 86 మార్కు దాటు తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నిరంతర క్షీణత కేవలం సంఖ్యల మార్పు మాత్రమే కాకుండా, 2014 నుండి భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను ప్రతిబింబిస్తుంది. రూపాయి పతనాని కి పలు కారణాలు ఉన్నాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థతో పాటు సామాన్య ప్రజల జీవనానికి తీవ్రమైన ప్రభావాలను చూపుతోంది. ఈ సమస్యపై లోతుగా పరిశీలించి పరిష్కార మార్గా లను ఆవిష్కరించడం అత్యవసరం. 2014లో రూపాయి డాలర్తో సుమారు 60 వద్ద ట్రేడ్ అయింది. కానీ ఆ తర్వాతి సంవత్సరాల్లో ఇది స్థిరంగా తగ్గుతూ వచ్చింది. 2016లో డీమోనిటైజేషన్ వంటి ఆర్థిక చర్యల కారణంగా రూపాయి క్షీణత మొదలైంది. అదేవిధంగా, జీఎస్టీ అమ లు ప్రారంభ దశలో అనేక ఆర్థిక అనిశ్చితులను కలిగించింది. 2018లో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, పెరుగుతున్న ముడి చమురు ధరలు కూడా రూపాయి విలువను దెబ్బతీశాయి. 2020లో కోవిడ్-19 మహ మ్మారి భారతీయ ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది, జీడీపీ తగ్గుదల, మరియు భారీ స్థాయిలో నిధుల ఉపసంహరణ, రూపాయి పతనాన్ని వేగవంతం చేశాయి. 2022లో యుక్రేన్-రష్యా యుద్ధంతో చమురు, గ్యాస్ ధరలను పెంచడం ద్వారా వాణిజ్య లోటును మరిం తగా పెంచి రూపాయిపై భారం మోపింది.

**రూపాయి క్షీణతకు కారణాలు:** ఈ కారణాలు అంతర్గతమైనవే కాకుండా బాహ్యమైనవి కూడా ఉన్నాయి. ప్రధానంగా, ముడి చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడటం వలన అధికంగా ప్రస్తుత ఖాతా లోటు సీఏడీ రూపాయి విలువను బలహీనపరిచింది. ప్రపంచ వడ్డీ రేటు పెరుగుదల, ముఖ్యంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న చర్యలు, డాలర్ బలపడటానికి దోహదపడ్డాయి. ఫలితంగా రూపాయి బలహీనమైంది. అంతేకాకుండా, భారతదేశానికి విదేశీ పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి, దీనికి కారణం జియోపాలిటికల్ అనిశ్చితులు మరియు దేశీయ నియంత్రణ సమస్యలు. స్థిరమైన ద్రవ్యోల్బణం మరియు అసంగత ఆర్థిక విధానాలు కూడా రూపాయి విలువను తగ్గించాయి.

రూపాయి బలహీనత సామాన్య ప్రజల జీవితాలపై అనేక విధాలుగా ప్రభావాన్ని చూపుతోంది. ముఖ్యంగా, చమురు వంటి దిగుమతి చేసే వస్తువుల ధరలు పెరగడం మూలంగా ద్రవ్యోల్బణం పెరుగుతోంది. పెరిగిన ధరలు మధ్యతరగతి మరియు దిగువ స్థాయి కుటుంబాలపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. అంతర్జాతీయ ప్రయాణాలు ,విదేశీ విద్య ఖర్చు విపరీతంగా పెరగడం వీటిని సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుంది. దిగుమతి ఆధారిత వ్యాపారాలు పెరిగిన ఉత్పత్తి వ్యయాలతో ఇబ్బందిపడుతున్నాయి. రూపాయి బలహీనత వల్ల ఎగుమతిదారులు సరైన ప్రయోజనం పొందలేకపోతున్నారు. అంతేకాకుండా, భారతదేశం తీసుకున్న విదేశీ అప్పులు మరింత భారంగా మారి, అభివృద్ధి ప్రాజెక్టులకు కేటాయించాల్సిన నిధులు తగ్గుతున్నాయి.

ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఆర్థిక నిపుణులు పలు పరిష్కారాలను సూచిస్తున్నారు. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం కీలకం. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం అవసరం. ఎగుమతి ఉత్పత్తులు మరియు మార్కెట్లను విస్తరించడం ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదాయాన్ని స్థిరంగా ఉంచుకోవచ్చు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి నియంత్రణ విధానాలను సులభతరం చేయడం, మరియు ఎనర్జీ స్వావలంబనకు కృషి చేయడం రూపాయి స్థిరత్వానికి దోహదం చేస్తాయి. ముడి చమురు ధరల ప్రభావం తగ్గించడానికి పునరుత్పత్తి శక్తి వనరులపై దృష్టి పెట్టాలి. రూపాయి పతనంపై ఆర్థిక నిపుణులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, రూపాయి స్థిరత్వం కోసం నిర్మాణాత్మక సంస్కరణల ఆవశ్యకతను హైలైట్ చేస్తూ, దేశీయ ఉత్పత్తి మరియు దిగుమతులపై ఆధారాన్ని



తగ్గించడానికి దీర్ఘకాలిక వ్యూహం అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ఆర్థిక సలహాదారు అర్వింద్ సుబ్రహ్మణియన్, రూపాయి బలహీనత తాత్కాలికంగా ఎగుమతులకు ప్రయోజనం కలిగించవచ్చని, కానీ దేశీయ పారిశ్రామిక పోటీదనాన్ని పెంపొందించకపోతే దీర్ఘకాలికంగా ఆర్థిక వ్యవస్థకు హాని కలగవచ్చని హెచ్చరించారు. ఆర్థిక నిపుణుడు కౌశిక్ బసు, ఉత్పాదకతను మెరుగుపరచడం, పన్ను విధానాలను సరళీకృతం చేయడం, మరియు పెట్టుబడిదారుల విశ్వాసం పెంచడానికి విధాన అనిశ్చితిని తొలగించడం కీలకమని అభిప్రాయపడ్డారు.

రూపాయి క్షీణత కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాకుండా, భారత ఆర్థిక విధానాల పటుత్వాన్ని ప్రతిబింబిస్తోంది. బాహ్య అంశాలు నియంత్రణలో లేకపోయినప్పటికీ, దేశీయ ఆర్థిక చర్యల ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. స్థిరమైన రూపాయి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతికి మరియు ప్రజల సంక్షేమానికి కీలకం.మన విధాన నిర్ణేతలు సమయోచిత చర్యలు తీసుకోకపోతే, రూపాయి క్షీణత భారతదేశం ఎదుగుదల ఆశయాలను మరింత బలహీనపరచగలదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పారదర్శకత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదం.




ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి కీలకం.అది స్వేచ్ఛగా, వివాదరహితంగా, నిఖార్సుగా జరిగితేనే ప్రజా ప్రభుత్వానికి ఓ అర్థం.అలా జరగాలి. జరిగినట్టు కనిపించాలి.అందుకు ఎన్నికల కమిషన్ పనితీరు,ఎన్నికల ప్రక్రియ సందేహాలకు అతీతంగా ఉండాలి.పారదర్శక విధానాల వల్ల వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుంది. ముగిసిన దశలో సైతం ఏ చిన్న అనుమానం ఎవరు వ్యక్తం చేసినా ఋజువులతో నివృత్తి చేసేలా వ్యవహరించాలి.అది ప్రజాస్వామ్య స్ఫూర్తి. అయితే దురదృష్టవశాత్తూ ఎన్నికల మార్గదర్శకాల్లో ఎన్నికల కమిషన్ సిఫార్సు తో కేంద్రం తీసుకువచ్చిన మార్పులు ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి.ఆ మార్పులు వల్ల ఇకపై జరిగేది ఏమిటంటే ఎన్నికల ప్రక్రియ లో నిఘాలో భాగంగా వాడే వెబ్ కెమెరా ఫుటేజ్ గానీ, సీసీ కెమెరా కవరేజీ గానీ సమాచారం గా అడిగినవాళ్ళకు ఇవ్వనక్కర లేదని.ఇలా ఇవ్వగలిగిన సమాచారాన్ని తొక్కిపట్టే నిబంధనలతో ఏం సాధిస్తున్నట్టు?మరింత సమాచారం అందజేస్తూ, అవసరమై నప్పుడు సాక్ష్యాధారాలను ఇవ్వడానికి రెడీ కావాల్సింది పోయి,అందుకు విరుద్ధంగా బిగుసుకుపోవడం ఎందుకు? ప్రక్రియ పై ఇప్పుడున్న పెద్ద సందేహాల్లో ఒకటి..పోలింగ్ ముగింపు దశలో ఒక్కసారిగా పెరుగుతున్న ఓటింగ్ శాతం గురించి.పొద్దల్లా జరిగిన శాతంతో చూస్తే, ముగింపు ఆఖరు దశలో జరిగిన శాతం అసాధారణంగా ఉండడం గురించి.అవసరమైన కెమెరా ఫుటేజ్ అందుబాటులో ఉంచడం ద్వారా తప్పేమీ జరగ లేదని ఎన్నికల సంఘం నిరూపించొచ్చు.అలా ఇవ్వనేకూడదని అంటే తప్పేదో జరిగినట్లేనని ఎవరైనా భావిస్తారు.సకల సమాచారం లభ్యమయ్యే సమాచార విప్లవ శకంలో,ఉన్న సమాచారాన్ని కూడా దాచిపెడతాం అంటే ఏమిటర్థం?అది తాటిచెట్టు క్రింద పాలు తాగుతున్నట్టు కూడా కాదు,చెట్టెక్కి మరీ తాగుతున్నట్టు.అవి పాలే అని మనల్ని నమ్మమన్నట్టు.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



● స్కిల్ యనివర్శిటీ అంశంపై చర్చ ● ఐటీ స్టార్టప్‌ల రంగంలో మైక్రోసాఫ్ట్ మద్దతును కూడగట్టే దిశగా కొనసాగిన సమావేశం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఐటీశాఖ మంత్రి మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి బంజారాహిల్స్‌లోని సత్య నాదెళ్ల నివాసానికి చేరుకున్న సీఎం.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. స్కిల్ యూనివర్సిటీ గురించి ఆయనతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచీ మైక్రోసాఫ్ట్‌కు సానుకూలంగా ఉంది. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ సెంటర్‌లో సుమారు 4 వేల ఉద్యోగాలు వచ్చే విధంగా ఇటీవల ఒప్పందాలు జరిగాయి. దీనికి సంబంధించిన పురోగతిపైనా సత్యనాదెళ్లతో చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీలో ప్రధాన భాగస్వామి కావాలని ఆయన్ని కోరేందుకే ప్రధానంగా ఈ సమావేశం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను సత్య నాదెళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషించాలని కోరే అవకాశముంది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులోనూ మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించేలా సత్యనాదెళ్లతో సీఎం మాట్లాడారు. ఐటీ స్టార్టప్‌ల రంగంలో మైక్రోసాఫ్ట్ మద్దతును కూడగట్టే అంశంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం.

# మన్మోహన్ సింగ్ గొప్ప మానవతావాది

● మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ ప్రధానమంత్రి, డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప మానవతావాది, దార్శనికులు, ఆర్థిక రూపశిల్పి.., వారి మరణం దేశానికి తీరని లోటు అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శాసనసభలో వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ బలపరిచారు. భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానానికి పూర్తి మద్దతు తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గ ఆర్థికవేత్తగా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ గా, ఆర్బీఐ గవర్నర్ గా , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా భారతదేశంలో చెరగని ముద్ర వేశారని మంత్రి వెల్లడించారు. 1990 చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందుల్లో ఉందన్నారు. పూర్వ ప్రధాని దివంగత నేత పివి నరసింహారావు గారు మన్మోహన్ సింగ్ గారి ఆర్థిక మేదస్సు, ఇంటికి రెడ్డిని గుర్తించి వారిని క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించారన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక రంగాన్ని గాడిన పెట్టారన్నారు. అందులో ప్రధానంగా విధానాల ను ప్రవేశపెట్టి దేశంలో బ్యాంకింగ్ సెక్టర్ను, ఇన్సూరెన్స్ సెక్టర్ను, కమ్యూనికేషన్ సెక్టార్ తో పాటు ఇతర రంగాల్లో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ లను ప్రోత్సహించారన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాల ప్రభావం తో దేశంలో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. దేశ జిడిపి గణనీయంగా పెరిగటం తో పాటు ఎకనామిక్ స్టెబిలిటీ సాధించి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఆవిర్భవించిందన్నారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ డా . మన్మోహన్ సింగ్ దార్శనికత్వాన్ని గుర్తించి ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక స్థిరత్వం తో పాటు విద్యా, వైద్య, ఉపాధి రంగాలకు సంబంధించి చారిత్రక చట్టాలను రూపొందించారన్నారు. ఉపాధి హామీ పథకం ను ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత ప్రజలు వలస పోకుండా 100 రోజుల ఉపాధి గ్యారెంటీని ఈ చట్టం ద్వారా కల్పించారన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. సమాచార హక్కు చట్టం ప్రవేశపెట్టి ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చట్టాన్ని రూపొందించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై సమాచారం అందించేలా ఈ చట్టాన్ని డాక్టర్ మన్మోహన్ సింగ్ రూపొందించారన్నారు.

ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఆహార భద్రత) ను ప్రవేశపెట్టి ప్రజల యొక్క ఆహార భద్రత ప్రభుత్వం బాధ్యత అని చాటి చెప్పేలా ఈ చట్టాన్ని రూపొందించారన్నారు. వైద్య రంగంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు స్కీంను ప్రవేశపెట్టారన్నారు. అమెరికాతో చారిత్రాత్మక న్యూక్లియర్ ఒప్పందాన్ని చేసుకున్న ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కిందన్నారు. వీటితోపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో భాగంగా ఆనాటి యూపీఏ కోర్ కమిటీ సమావేశంలో నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారితో చర్చించే అవకాశం నాకు దక్కిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు మానవతావాది, గొప్ప ఆర్థికవేత్త, దార్శనికులు, మితభాషి గా దేశానికి ఎన్నో గొప్ప సేవలు అందించారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో, ప్రజా జీవితంలో హంగామా, ఆర్భాటం , ఆడంబరాలే కాదు మానవత్వం, దార్శనీయకత్వం, పారదర్శకతతో కూడిన సేవలు అందించవచ్చని నిరూపించిన మహా నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు. ఈ తరానికి, రాబోయే తరాలకు స్ఫూర్తి ప్రదాత గా నిలిచారన్నారు.

అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం యావత్ దేశానికి తీరని లోటు అన్నారు. దేశానికి విశిష్ట సేవలు అందించిన ఆ దార్శనికునికి మనస్ఫూర్తిగా నివాళు లర్పిస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# రూపాయి గురించి స్పందించరేం..

● ప్రధానిపై కాంగ్రెస్ విమర్శలు



డిల్లీ: రూపాయి విలువ క్షీణతను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. యూపీఏ పాలనలో రూపాయి విలువ పడిపోయినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవర్తించిన తీరును గుర్తు చేసింది. ఇప్పుడు ఈ విషయంలో ఆయన వద్ద ఎటువంటి మాటలు లేవని విమర్శించింది. "అమెరికా డాలరుతో పోలిస్తే మన దేశ కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి (85.27)కి చేరుకుంది. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. 2014లో ఇదే అంశంపై నాడు గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ యూపీఏ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. యూపీఏ ప్రభుత్వం దేశ రక్షణ, రూపాయి విలువ గురించి పట్టించుకోవడం లేదని నాడు ఆయన ఆరోపించారు" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ గుర్తు చేశారు. "నాడు ఆయన చేసిన వ్యాఖ్యలను మరోసారి గుర్తు చేస్తున్నాం. సంక్షోభాలు వస్తాయి. ఆ సమయంలో ప్రభుత్వం నిస్సహాయంగా ఉంటే సంక్షోభం తీవ్రంగా మారుతుంది. ఇప్పుడు దేశ పాలకులు రక్షణ, రూపాయి విలువ పతనం గురించి ఆలోచించడం లేదు. కేవలం తమ కుర్చీని కాపాడుకునేందుకు మాత్రమే ఆలోచిస్తున్నారు" అని విమర్శించారు. "రాజకీయ ప్రయోజనాల కోసం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. కానీ, ప్రస్తుతం రూపాయి విలువ క్షీణత విషయంలో ప్రధాని మోదీ వద్ద ఎలాంటి మాటలు లేనట్లుగా అనిపిస్తోంది" అని అన్నారు. రూపాయి విలువను స్థిరీకరించేందుకు ఆర్‌బీఐ బిలియన్ల డాలర్ల విదేశీ మారక నిల్వలను వినియోగించిందన్నారు. ఇప్పటివరకు ఎన్ని రూ. వేల కోట్లు ఉపయోగించారని ప్రశ్నించారు.

## కేంద్రం నుంచి హెూం శాఖకు రావాల్సిన

# నిధుల కోసం కృషి చేస్తాను

● సచివాలయంలో హెూంమంత్రి అనితతో భేటీ ● పోలీస్ శాఖలోని పలు శాఖ అధికారులతో సమీక్షా సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉంది. అలాగే పోలీస్ స్టేషన్లు, జైళ్ళ ఆధునికీకరణకు కేంద్రం నుంచి పెండింగ్ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని కేంద్ర హెూంశాఖ కమిటీలో సభ్యుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. కేంద్ర హెూంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హెూం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. తన పేషీకి వచ్చిన ఎంపి కేశినేని శివనాథ్ కు మంత్రి అనిత సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి అనితకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించటంతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి కొండ పల్లి బొమ్మను బహుకరించారు. ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటోన్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్స్, జైళ్లు ఆధునీకరించేందుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం హెూం మినిస్టర్ అనితతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర హెూంశాఖ కమిటీలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హెూంమంత్రి అనిత నేతృత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. అలాగే గ్రేహౌండ్స్,అప్పా వంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తునిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ గొప్ప నాయకులు

● దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది ఆయనే
● ప్రధానిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రధానిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. మన్మోహన్ గొప్పతనం, సామర్థ్యాన్ని తొలిసారి గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని గుర్తుచేశారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "పీవీ నరసింహారావు ప్రధాని ఆయన ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధం లేని ఆర్థికవేత్త అందుబాటులో ఉన్నారని గుర్తించి మన్మోహన్‌ను ఆర్థికశాఖకు మంత్రిగా నియమించారు. పీవీ నాయకత్వం, మన్మోహన్ సిద్ధాంతాలతో దేశంలో సమూల సంస్కరణలు, విప్లవాత్మక మార్పులను వచ్చాయి. సింపుల్ లివింగ్.. హైథింకింగ్ అనే మాటకు మన్మోహన్‌సింగ్ పర్యాయపదం. అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా ప్రజాస్వామిక నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే కేసీఆర్ ఆయన క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. మంత్రిత్వ శాఖ విషయంలో ఓ సమస్య వచ్చింది. మన్మోహన్ కేసీఆర్‌కు షిప్పింగ్ శాఖ కేటాయిస్తే భాగస్వామ్య పక్షంగా ఉన్న డీఎంకే నేతలు అభ్యంతరం తెలిపారు. ఆ శాఖ ఇస్తామని తమకు మాటిచ్చారన్నారు. దీంతో కేసీఆర్ ఒక్క క్షణం కూడా సంకోచించకుండా ఆ పోర్ట్ ఫోలియోను వదులుకున్నారు.

# తెలంగాణలో క్రైం రేట్ పెరిగింది

● సీఎం రేవంత్‌పై కవిత ధ్వజం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది.. శిక్షలు తగ్గాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. క్రైం రేటు పది శాతం పెరిగిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో ఇంత పెద్ద నాయకులు ఉండి ఏం లాభమని.. బీజేపీ ఎమ్మెల్యేలను పని చేయనీయడం లేదని ఫైర్ అయ్యారు. ఇవాళ (సోమవారం) నిజామాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కళ్లల్లో పెట్టుకుని చూసుకున్నారని చెప్పారు. ప్రజలను మభ్య పెట్టి కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎప్పుడు వస్తారో తెలియదని మండిపడ్డారు. ఆరు నెలల నుంచి పోలీస్ కమిషనర్ ఇక్కడ లేరని చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామన్నారని.. ఇంత వరకు ఎవరికీ రాలేదని కవిత అన్నారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇసుక అక్రమ వ్యాపారం.. గుట్కా దందా యథేచ్ఛగా సాగుతోందన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన వారు కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్‌ను అభివృద్ధి చేస్తారని అనుకుంటే ఇక్కడ హైడ్రా లాగా నిద్రా తెస్తా అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజలను భయాందోళనకు గురి చేయకుండా అభివృద్ధి పనులకు నిధులు తేవాలని కోరారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని చెప్పారు. కాంగ్రెస్‌ను నిలదీస్తే బీజేపీకి అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# వచ్చే మార్చినాటికి మరొక 50వేల ఇళ్లు

● మంత్రి సారధి అధికారులకు ఆదేశాలు
● పూర్తి అయిన లక్ష ఇళ్ల నిర్మాణాలను త్వరలో ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని వచ్చే మార్చి నాటికి మరొక 50వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి లక్ష్యాలను నిర్దేశించాలని రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు.పార్థసారధి అధికారులను ఆదేశించేరు. రాష్ట్రంలో అమలు అవుతున్న గృహనిర్మాణల పై మంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించేరు.రాష్ట్రంలో పూర్తి అయిన లక్ష ఇళ్ల నిర్మాణలకు త్వరలో ప్రారంభించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించేరు.రాష్ట్రంలో ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని, మిగిలినజిల్లాలలో మంత్రులు, శాసన సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తారని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.ఇళ్ళు నిర్మాణాలు జరిగిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కలిగించటానికి చర్యలు చేపట్టాలని,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్, విద్యుత్ తదితర అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రణాళికలు రూపొందించాలని, మంత్రి ఆదేశించేరు. అవసరమైతే పంచాయితీరాజ్, రహ దారులు,భవనాలు,పురపాలక శాఖ మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిధులు విడుదలకు మంత్రుల స్థాయిలో సమావేశాలు నిర్వహిద్దామని మంత్రి శ్రీ పార్థ సారధి వివరించేరు.

ప్రతీ రోజు జిల్లా అధికారులుతో సమావేశాలు నిర్వహించాలని, ఇళ్లనిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించేరు.రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కే.రాజబాబు రాష్ట్రంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు.

# గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం



భీమవరం : బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో గౌతు లచ్చన్న గారి విగ్రహానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కంచి సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవ కమిటీ వై కే హైకోర్టు న్యాయవాది ప్రజా సంఘాల పిలుపుమేరకు ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గౌతు లచ్చన్న గారు ఒక కులానికి ఒక వర్గానికి ఒక పార్టీకు చెందిన వ్యక్తి కాదని గౌతు లచ్చన్న గారు అన్ని వర్గాలకు చెందిన వారిని అన్ని పార్టీలకు చెందిన వారిని 1930 సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని స్వాతంత్ర సమరంలో పాల్గొన్నారు క్విట్ ఇండియా మూమెంట్లో పాల్గొని ఆ రోజుల్లోనే రణభేరి అనే ఒక పత్రికను స్థాపించారన్నారు ఐ ఎన్ టి యు సి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులుగా చేసి ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాల కార్మిక విభాగము నుంచి ఎమ్మెల్యేగా మద్రాస్ రాష్ట్రంలో పనిచేసారని 1952లో ప్రసన్న సభ్యునిగా ఎన్నికయ్యారు టంగుటూరి ప్రకాశం పంతులు గారి మంత్రివర్గంలో వ్యవసాయ కార్మిక శాఖ మంత్రిగా 54 రోజులు పని చేశారు 1955లో సోంపేట నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికై గోపాల్ రెడ్డి గారి మంచి వర్గంలో విద్యుత్ శక్తి కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన బృహ బహుముఖ ప్రజ్ఞాశాలి.1986లో తిరుపతిలో జరిగినటువంటి బీసీ మహాసభ ద్వారా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించడంలో ప్రముఖగా కృషి చేసిన వ్యక్తిగత లచ్చన్న. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడిగా ఆయన ఎన్నో సేవలు ఈ ఆంధ్రప్రదేశ్కి అందించిన వ్యక్తి 1997లో గీత కులాలలో ఉన్నటువంటి ఐదు ఉప కులాలు కలిసి ఒకే కమ్యూనిటీ గా ఉండాలని జీవో నెంబర్ 16 ని తీసుకొచ్చిన ఘనత గౌతు లచ్చన్న గారికి దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు గుబ్బల నాగరాజు, భీమవరం నియోజకవర్గ కన్వీనర్ జంపన ధనరాజు, బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి కుక్కల యుగంధర్,బీసీ నాయకులు బాల పరమేశ్వరరావు, గంగారావు, బొల్లా శ్రీనివాస్, పితాని భాస్కరరావు, చెల్లబోయిన గోవింద్, బొక్క సూరిబాబు, గొలగాని రమేష్ యాదవ్, నమ్మి రామకృష్ణ యాదవ్, మోదు విజయ్, బడుగు బాలాజీ, చల్లబోయిన సోమరాజు, పాల సూర్యనారాయణ, తాతారావు, గుత్తుల వాసు, పాల రాంబాబు, పాల పెద్దబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తిరుమలలో తెలంగాణ సిఫార్సు లేఖలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడు కు తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. తిరుమలలో తెలంగాణ భక్తులకు ప్రత్యేక దర్శనం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగిన తమ కృషి ఫలించిందన్న మంత్రి కొండా సరేఖ అన్నారు.తిరుమల దర్శన సౌకర్యాన్ని తెలంగాణ భక్తులకు నూతన సంవత్సర కానుకగా మంత్రి సురేఖ అభివర్ణించారు. ఇరు రాష్ట్రాల మధ్య ఎల్లవేళలా ఇదే విధంగా సహృద్భావ వాతావరణం, సహకారం కొనసాగాలని ఆకాంక్షించిన మంత్రి కొండా సురేఖ. తిరుమలలో తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి కల్పన విషయంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను పరిగణలోకి తీసుకునేందుకు అంగీకారం తెలిపినందుకుగాను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తనతో పాటు, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు చేసిన కృషి ఫలించడంతో మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతినిత్యం అశేష భక్తజనంతో విలసిల్లే తిరమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో రాష్ట్ర ప్రజలకు ఊరట లభించినట్లైందని మంత్రి సురేఖ తెలిపారు.

తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వారానికి ఏవైనా రెండు రోజులు (సోమవారం నుండి గురువారం వరకు) విఐపి బ్రేక్ దర్శనానికి (రూ.500) సంబంధించి రెండు లేఖలు, స్పెషల్ ఎంట్రీ దర్శనానికి (రూ.300) సంబంధించి రెండు లేఖలకు టిటిడి అనుమతి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు మంత్రి సురేఖ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని లేఖలకు అనుమతిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇదే విధంగా ఎల్లవేళలా సహృద్భావ వాతావరణం, సహకారం నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణ భక్తులకు అందిస్తున్న ఈ సౌకర్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన సంవత్సర కానుకగా మంత్రి సురేఖ అభివర్ణించారు.

● ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ● నాలుగు నెలల్లో.. గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. ఎగిసి పడుతున్న బిసిల ఉద్యమం ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవి నాయకత్వం ● తెలంగాణ గడ్డపై ఎగుస్తున్న బీసీల పోరాటం ● కుల గణన సాధనలో కీలకపాత్ర ● ఎం.ఎస్.ఎం.ఇ పాలసీలో బీసీల ప్రస్థావన ● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై పోరాటానికి కార్యాచరణ ప్రణాళిక ● స్వచ్ఛందంగా కలిసి వస్తున్న అన్ని వర్గాలు ● రాజకీయ పార్టీల నుండి మొదలు స్వచ్ఛంద సంస్థల వరకు బీసీ ఉద్యమంలో మమేకం

# తెలంగాణలో రగిలిన బిసి ఉద్యమం






తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పోరాటాలకు చిరునామా తెలంగాణ, ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ, అణచివేతపై తిరుగు బావుటా తెలంగాణ, తెలంగాణ గడ్డ పై నేడు బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తోంది. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం బీసీ ఉద్యమానికి బీసీల రాజ్యాధికారానికి లక్ష్యంగా ఎన్నో సంఘాలు సంస్థలు పార్టీల నేతలు నేడు పోరాటాలు చేస్తున్నాయి తెలంగాణలోనే బీసీ ఉద్యమ సంస్థలకు సంఘాలకు మూస ధోరణిఅంశాల పై పోరాటాల వీడి కులగణన ఎమ్మెస్ ఈఎంఈ ,డబ్ల్యూఎస్ రిజర్వేషన్ వంటి అంశాలపై దిశా నిర్దేశం చేసి కులగణన సాధించి నేడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. ఈ దిశగా ప్రయాణిస్తోంది బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ టి. చిరంజీవులు. తాను పదవిలో ఉన్నప్పుడు బీసీలకు జరుగుతున్న అన్యాయంలపై నొప్పిని పంటి బిగువనా భరించి, ఉద్యోగం నుంచి రిటైర్ అయిన తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణలోకి ప్రత్యక్షంగా దిగాడు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్థాపించి ఒకవైపు ప్రత్యక్షంగా బీసీ పోరాటాలు చేస్తూ మరోవైపు బీసీ సంఘాలకు, సంస్థలకు, బీసీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. దీనికి అన్ని వర్గాల నుండి అనూహ్యస్పందన లభిస్తుంది.13 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన బత్తుల సిద్దేశ్వర్ పటేల్, గత పది సంవత్సరాలుగా నిరంతరం బీసీల చైతన్య కోసం పనిచేస్తూ బీసీల కోసం పోరాటం చేస్తున్న చామకూర రాజు కె.వి గౌడ్, దేశంలోని అన్ని యూనివర్సిటీలలో బలమైన ఓబీసీ విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో సైతం సంచార జాతుల్లో చైతన్య ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఒంటెద్దు నరేందర్, పారిశ్రామికవేత్తలను వ్యాపారవేత్తలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నా దాసరి కిరణ్ కుమార్ భాగస్వామ్యంతో కలిసి చేతుల బీసీలతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని చేసేందుకు కసరత్తులు చేస్తున్నారు మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు. వెయ్యి యోజనాల దూరమైన ఒక్క అడుగుతో ప్రారంభమౌవుతుందని నానుడి. బీసీల రాజ్యాధికారం సాధనే అంతిమ లక్ష్యంగా ఆవిర్భవించిన బిసి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ తొలి సమావేశం 30 -7 -2024 హైదరాబాదులోని తాజ్ కృష్ణ హెూటల్లో జరిగింది.

నిరంతర కార్యక్రమాలు చేస్తూ 11-11 -2024 ఢిల్లీలో రాజ్యాంగ క్లబ్లో సమావేశం, 12 -12 -20 24 జంతర్ మంతర్ వద్ద ధర్నా వరకు కొనసాగింది. ఈ మధ్యలో హైదరాబాద్ లోని హెూటల్ మనోహర్ బేగంపేటలో తేదీ 8 -9 -20 24 సమావేశం, కినారా హెూటల్ హబ్సిగూడలో 5 -10 -2024న, 16 -10 -2024 తేదీలలో సమావేశం నిర్వహించడం జరిగింది. అలాగే 25 -8 -2024 వరంగల్ కాజీపేటలో, పెద్దపల్లిలో 3 -11 -24, మిర్యాలగూడలో 4-11-24న, భూపాలపల్లిలో 1-12-24న, 10 -9 -24 ఆర్మూర్లో మరియు మహబూబ్ నగర్ లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయం, బిసి లపై జరుగుతున్న అణచివేతను వివరించారు. అంతేకాకుండా వివిధ బీసీ సంఘాలు నిర్వహించిన మరిన్ని సమావేశాలలో కూడా పాల్గొని బీసీలకు రాజకీయ పార్టీలు చేస్తున్న అన్యాయాలను అణిచివేతలను వివరించడం జరిగింది. అనేక సమావేశాలలో పాల్గొనటమే కాకుండా సోషల్ మీడియా ద్వారా అనేక వీడియోలు, టీవీ చర్చ కార్యక్రమాలు, వివిధ దినపత్రికలలో వ్యాసాల ద్వారా బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ బీసీ భావజాలం వ్యాప్తికి, బీసీల చైతన్యమునకు కృషి చేయడమైనది. బిసి కమిషన్ మరియు డెడికేటెడ్ కమిషన్ లకు కుల గణనపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రారంభించిన నాలుగు నెలల కాలంలోనే గల్లి నుంచి ఢిల్లీ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అనేక విషయాలలో విజయాలు సాధించారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. తాజ్ కృష్ణ లో చారిత్రాత్మక సదస్సు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10వ 2024 తేదీన తెలంగాణ రాష్ట్రంలో సమగ్రకుల సర్వేకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు నవంబర్ లో కులగణన చేపట్టింది. దీనికి ముఖ్య కారణం, జూలై 30, 2024 న తాజ్ కృష్ణ హెూటల్లో జరిగిన సమావేశం. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 15న 150 కోట్లు కేటాయిస్తూ జీవో ఇచ్చి తర్వాత ఎలాంటి పురోగతి లేని సందర్భంలో తాజ్ కృష్ణ హెూటల్‌లో జరిపిన సమావేశం తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలలో కులగణన ఆవశ్యకత గురించి వివరించి కదలిక తేవడంతో పాటు బీసీ నేతలలో చైతన్యం నింపింది. ఆ తర్వాత అన్ని సంఘాలు కలిసి చేసిన పోరాటాల ఫలితం ఈరోజు తెలంగాణలో సమగ్ర కులగణన. 2. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పై అవగాహన: కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తీసుకొచ్చిన 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్, కేంద్రంలో జనవరి 2019 నుంచి అమలులో ఉండగా రాష్ట్రంలో 2021 నుండి అమలులోకి వచ్చినాయి. ఈ రిజర్వేషన్లు వలన బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పత్రికలలో సోషల్ మీడియాలో విస్తృతముగా ప్రచారం చేయడం వలన ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంతట ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని చర్చ జరుగుతోంది. ఇది రాబోయే కాలంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లపై ఉద్యమాలకు కూడా దారి తీసే అవకాశం ఉంది. 3. ఎం.ఎస్.ఎం.ఈ పాలసీపై పోరాటం.

రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ అండ్ కామర్స్ జీవో ఎంఎస్ నెంబర్ 16 తేదీ 18 -9 -20 24 ద్వారా తీసుకువచ్చిన ఎం.ఎస్.ఎం.ఈ పాలసీలో బీసీల ప్రస్తావన లేదు. ఈ విషయంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా, బీసి ఇంటెలెక్చువల్స్ తో సమావేశం నిర్వహించి ఎం.ఎస్.ఎం.ఈ పాలసీలో బీసీల అభ్యున్నతికి తగు సూచనలు ఇవ్వాలని కోరుతూ బిసి వెల్ఫేర్ మెమో 2872 కె 30. 11. 2024 ద్వారా ఒక కమిటీని నియమించటం జరిగింది .ఈ కమిటీలో ఇంటలెక్చువల్ ఫోరం నుంచి చైర్మన్ చిరంజీవులును ఒక సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ కమిటీ రెకమండేషన్ల ద్వారా రాబోయే కాలంలో ఎం.ఎస్.ఎం.ఈ పాలసీ లో తగు సవరణలు జరగటం తథ్యం. 4. రాబోయే జనాభా లెక్కల( సెన్సెస్) లో కుల గణన – కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే సెన్సెస్ లో కుల గణన చేయాలని, వచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఓబీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఢిల్లీలో రాజ్యాంగ క్లబ్ లో సెమినారు అలాగే, జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరిగింది. అనంతరం తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఢిల్లీ బాట పట్టినవి. 5.జీవో 29 పై పోరాటం – రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షలో మెయిన్ పరీక్షకు క్వాలిఫై అయ్యే అభ్యర్థుల ఎంపిక విధానంపై తీసుకొచ్చిన జీవో 29 వలన బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తేది 21 -10 -20 24వ తేదీన గవర్నర్ ను కలిసి మెమోరాండం సమర్పించడం జరిగింది. 6. ఆమరణ నిరాహార దీక్ష బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యుడైన బత్తుల సిద్దేశ్వరులు 13 రోజులపాటు తేదీ 25-8-2024 నుంచి సెప్టెంబర్ 5, 2024 వరకు ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది .రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్లతో చేసిన ఈ ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది.పై చర్యల ద్వారా తెలంగాణలో బీసీ వాదం గ్రామాలకు పాకుతుంది. ఒక నిశ్శబ్ద విప్లవానికి బీసీ ఇంటలెక్షన్ ఫోరం నాంది పలికింది. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో జనరల్ కేటగిరి స్థానాలలో కూడా బీసీలు నిలబడి పోటీ చేసే ఆత్మ ధైర్యం స్థైర్యాన్ని తీసుకు రావడం జరిగింది. అలాగే టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా పోటీ చేయించేందుకు వ్యూహ చేస్తున్నారు. రాబోయే కాలంలో బీసీలు మరింత సంఘటితమై, చైతన్యవంతులై రాజ్యాధికారాన్ని దక్కించుకోవడానికి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో చైతన్య సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. లక్ష మంది బీసీలకు ఉచిత రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి, బీసీ రాజకీయ చైతన్య విస్ఫోటనం తెచ్చేదిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

రౌండప్ 2024

# ప్రపంచాన పదనిసలు



**2025 సంవత్సరంమరికొద్ది గంటల్లో రాబోతోంది. 2024 సంవత్సరంలో దేశంలో అనేక రాజకీయ ఘటనలు దేశవ్యాప్తంగా ప్రజలకు ఆసక్తిని కలిగించాయి. ఊహించని ఎన్నో కీలక పరిణామాలు దేశ రాజకీయాలలో చోటుచేసుకున్నాయి. అలాగే ప్రపంచంలోని పలుదేశాల్లో సాధారణ ఎన్నికలు జరిగాయి. ఈ జాబితాలో బంగ్లాదేశ్, బ్రెజిల్, ఇండోనేషియా, మెక్సికో, పాకిస్తాన్, రష్యా, యునైటెడ్ స్టేట్స్ ఉన్నాయి. ఇదేవిధంగా 2024 జూన్లో యూరోపియన్ పార్లమెంటుకు ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల పరంగా 2024 పలు రాజకీయ పార్టీలకు కష్టతరమైన సంవత్సరంగా నిలిచింది. పలు దేశాల్లోని ఓటర్లు ప్రభుత్వ మార్పు కోసం ఓటు వేశారు. ఈ నేపధ్యంలో కొన్ని దేశాల్లో అధికార పార్టీ మెజారిటీ కోల్పోయింది. 2024లో ఓటింగ్ ద్వారా అధికారంలో మార్పులు చోటుచేసుకున్న అనూహ్య ఘటనలివే..**

**జనవరిలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు :**

జనవరి 6: భారత్లో మొదటి సౌర మిషన్లో ఇస్రో ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక విజయవంతంగా ఒకటో సూర్యభూమి లగ్రాంజియన్ పాయింట్ (%లా%1) చుట్టూ చివరి కక్ష్యలోకి ప్రవేశించింది.

జనవరి 12 : ముంబైని నవీ ముంబైని కలుపుతూ భారత్లోనే అతి పొడవైన వంతెన, ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

జనవరి 14 : రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రను ఇంఫాల్, మణిపూర్ నుంచి ప్రారంభించారు.

జనవరి 22 : ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించారు.

జనవరి 24 : హిండెన్బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్ ద్వారా స్టాక్ మానిప్యులేషన్, మోసాన్ని ఆరోపిస్తూ నివేదికను ప్రచురించింది.

జనవరి 31 : భూ కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జార□ండ్ సీఎం హేమంత్ సోరెన్ను ఈడీ అరెస్ట్ చేసింది.

**ఫిబ్రవరిలో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

ఫిబ్రవరి 7 : ఉత్తరాఖండ్ శాసనసభ యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు 2024ను ఆమోదించింది. ఈ చట్టాన్ని ఆమోదించిన భారత్లోనే మొదటి రాష్ట్రంగా నిలిచింది.

ఫిబ్రవరి 27 : రాజ్యసభలోని 245 మంది సభ్యులలో 65 మందిని ఎన్నుకోవడానికి ఎన్నికలు జరగగా, బీజేపీ 32 స్థానాలను గెలుచుకుంది

**మార్చిలో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

మార్చి 11 : పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి హింసకు గురవుతున్న మైనారిటీలకు భారత పౌరసత్వం మంజూరుకు పౌరసత్వ సవరణ చట్టం అమలు చేసింది.

మార్చి 14 : ఎన్నికల సంఘం ఎస్బీఐ సమర్పించిన ఎలక్టోరల్ బాండ్ల డేటాను ప్రచురించింది. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఫిబ్రవరి 15న ఎస్సీ దాన్ని కొట్టేసింది.

మార్చి 21 : ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ను ఈడీ అరెస్ట్ చేసింది.

**ఏప్రిల్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

ఏప్రిల్ 5 : 90 స్థానాలకుగాను 48 స్థానాలను గెలుచుకుని రికార్డు స్థాయిలో మూడోసారి హర్యానా శాసనసభలో బీజేపీ విజయవంతంగా నిలిచింది.

ఏప్రిల్ 19 : అరుణాచల్ ప్రదేశ్ శాసనసభ ఎన్నికలు.. 60 స్థానాలకుగాను 46 స్థానాలతో బీజేపీ విజయం సాధించి, పెమా ఖండూ 3వ సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఏప్రిల్ 19 : 2024 సిక్కిం శాసనసభ ఎన్నికలు.. రాష్ట్రంలోని 32 స్థానాలకుగాను %ూఖవీ% (సిక్కిం క్రాంతికారి మోర్చా) 31 స్థానాలను గెలుచుకుంది.

**మేలో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

మే 22 : 2010 నుంచి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఇతర వెనుకబడిన తరగతుల (%ుదీజ%) సర్టిఫికెట్లను చెల్లుబాటు చేయకుండా కలకత్తా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

మే 26 : పశ్చిమ బెంగాల్లో రెమాల్ తుపాను తీరం దాటడంతో భారీ వర్షాల కారణంగా 12 మంది మరణించారు.

**జూన్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

జూన్ 4 : నరేంద్ర మోదీ తిరిగి ప్రధానమంత్రి వరుసగా 3వసారి అయ్యారు.

జూన్ 4 : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (%ఖ+%) సమయంలో క్రమరహిత ఫలితాలు, ప్రశ్న పత్రాల లీకేజీతో సహా వ్యత్యాసాలపై వివాదం చెలరేగింది.

జూన్ 4 : ఒడిశా శాసనసభ ఎన్నికల ఫలితాలు : నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ 24 ఏళ్ల పాలనకు ముగింపు పలికి బీజేపీ 78 స్థానాలను గెలుచుకుని చరిత్ర సృష్టించింది.

జూన్ 9 : రియాసి దాడి.. జమ్మూ కాశ్మీర్లో హిందూ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై లష్కరే తోయిబా ఉగ్రవాదులు దాడి చేయడంతో 9 మంది మృతి చెందారు.

జూన్ 17 : కాంచన్జంగా రైలు ప్రమాదం : పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలో న్యూ జల్పైగురి స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కాంచన్జంగా ఎక్స్ప్రెస్ను ఢీకొట్టింది. ఈ ఘటనలో 15 మంది మరణించగా, 60 మంది గాయపడ్డారు.

జూన్ 27 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 18వ లోక్సభను ప్రారంభించారు.

జూన్ 29 : భారత్ దక్షిణాఫ్రికాను ఓడించి 2024 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్పు గెలుచుకుంది.

**జూలైలో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

జులై 1 : భారతీయ న్యాయ సంహిత, 2023లో ఆమోదించిన మరో రెండు చట్టాలు వలసరాజ్యాల కాలం నాటి క్రిమినల్ కోడ్ల స్థానంలో అమలులోకి వచ్చాయి.

జూలై 2: హత్రాస్ తొక్కిసలాట.. ఉత్తరప్రదేశ్లోని హత్రాస్లో ఒక మతపరమైన కార్యక్రమంలో జనం చితకబాదడంతో కనీసం 123 మంది మరణించారు.

జూలై 12: అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహం ముంబైలో జరిగింది. ఈ వివాహానికి అంతర్జాతీయ వీఐపీలు హాజరయ్యారు.

జూలై 19 : భారతీయ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ అయిన ( రూ. 2000 కోట్లకు పైగా భద్రతా ఉల్లంఘనను ప్రకటించింది.

జూలై 23 : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 కేంద్ర బడ్జెట్ను సమర్పించారు.

జూలై 28 : పారిస్లో 2024 వేసవి ఒలింపిక్స్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో మను భాకర్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

జూలై 30 : కేరళలో వాయనాడ్ కొండచరియలు విరిగిపడటంతో 231 మంది మృతి చెందగా, 118 మంది గల్లంతయ్యారు.

జూలై 30 : 2024 పారిస్ ఒలింపిక్స్లో మిక్స్డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్లో మను భాకర్, సరబ్జోత్ సింగ్ కాంస్యం గెలుచుకున్నారు.

**ఆగస్టులో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

ఆగస్ట్ 1 : 2024 పారిస్ ఒలింపిక్స్లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 స్థానాల్లో స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.

ఆగస్ట్ 5: బంగ్లాదేశ్లో తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనల తర్వాత షేక్ హసీనా భారత్లో ఆశ్రయం పొందింది.

ఆగస్ట్ 7: 100 గ్రాముల బరువులో విఫలమైన వినేష్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్కు అనర్హుడయ్యాడు.

ఆగస్ట్ 8 : 2024 పారిస్ ఒలింపిక్స్లో పురుషుల హాకీలో భారత్ కాంస్య పతకాన్ని, జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా రజతం గెలుచుకున్నారు.

ఆగస్ట్ 9: 2024 పారిస్ ఒలింపిక్స్లో పురుషుల ఫ్రీస్టైల్ 57 కేజీల రెజ్లింగ్లో అమన్ సెహ్రావత్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.

ఆగస్టు 9: కోల్కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్పై అత్యాచారం, హత్యపై నిరసనలు చెలరేగాయి.

**సెప్టెంబర్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలివే :**

సెప్టెంబర్ 4 : 2024 త్రిపుర శాంతి ఒప్పందం త్రిపురలో 35 ఏళ్ల తిరుగుబాటుకు ముగింపు పలికింది.

సెప్టెంబరు 7: మణిపూర్లో కుకీ, మైతేయ్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో ఐదుగురు మృతి చెందారు.

సెప్టెంబరు 12 : ప్రముఖ సిపిఐ (ఎం) నాయకుడు సీతారాం ఏచూరి (72) మరణించారు.

సెప్టెంబరు 15 : ఢిల్లీ సీఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా, అతిషి బాధ్యతలు స్వీకరించారు.

సెప్టెంబరు 18 : తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు ఉందంటూ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.

సెప్టెంబరు 19 : ఖలిస్తాన్ మద్దతుదారుల పట్ల ఆరోపించిన సానుభూతి కారణంగా భారత్, కెనడా మధ్య సంబంధాలు కొత్త స్థాయికి చేరుకున్నాయి.

**అక్టోబర్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలు :**

అక్టోబరు 5 : జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు.. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ 90 సీట్లలో 48 గెలుచుకున్నాయి.

అక్టోబర్ 9 : ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ నావల్ టాటా (86) మరణించారు.

అక్టోబరు 21 : వాస్తవ నియంత్రణ రేఖ (%ూూజ%) వెంబడి 'పెట్రోలింగ్ ఏర్పాట్ల'పై భారత్, చైనా సంధానకర్తలు ఒప్పందానికి వచ్చారు.

అక్టోబరు 29 : మధ్యప్రదేశ్లోని బాంధవ్గఢ్ నేషనల్ పార్క్లో కలుషితమైన మిల్లెట్ తినడం వల్ల ఫంగస్ పాయిజనింగ్తో 10 ఏనుగులు చనిపోయాయి.

**నవంబర్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలు :**

నవంబర్ 1 : కౌటూరియర్ రోహిత్ బాల్ (63) మరణించారు.

నవంబర్ 5 : అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు.

నవంబర్ 8 : ఏఎంయూ మైనారిటీ హోదాను పునఃపరిశీలించాలని కోరుతూ 1967 నాటి అజీజ్ బాషా కేసును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

నవంబర్ 10 : భారత 50వ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేశారు.

నవంబర్ 11 : ఎయిర్ ఇండియాతో విలీనమైన తర్వాత విస్తారా తన కార్యకలాపాలను నిలిపివేసింది.

నవంబర్ 15 : ఝాన్సీ ఆస్పత్రిలోని నియోనాటల్ వార్డులో మంటలు చెలరేగడంతో 10 మంది చిన్నారులు మృతి చెందారు.

నవంబర్ 20 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు.. 288 స్థానాలకు 235 స్థానాల్లో అధికార మహాయుతి కూటమి విజయం సాధించింది.

నవంబర్ 20 : గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ, మరో 6 మంది రూ. 2,029 కోట్ల లంచం తీసుకున్న కేసులో యూఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు.

నవంబర్ 24 : ఉత్తరప్రదేశ్లోని సంభాల్లో మసీదు సర్వేపై ఘర్షణలతో నలుగురు మృతి చెందారు.

**డిసెంబర్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలు :**

డిసెంబర్ 3 : హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టుపై నిరసనకారులు త్రిపురలోని అగర్తలాలో బంగ్లాదేశ్ కాన్సులేట్ను ముట్టడించారు.

డిసెంబరు 4 : అస్సాం బహిరంగంగా గొడ్డు మాంసం తినడాన్ని నిషేధించింది.

డిసెంబర్ 12 : 18 ఏళ్ల గుకేశ్ దొమ్మరాజు అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ చెస్ ఛాంపియన్గా నిలిచాడు.

డిసెంబర్ 15 : తబలా మాస్ట్రో జాకీర్ హుస్సేన్ (73) మరణించారు.

డిసెంబర్ 17: వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

డిసెంబర్ 18: అంతర్జాతీయ క్రికెట్ నుంచి రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

డిసెంబర్ 26 : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) మరణించారు.

## ఢిల్లీసీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా, అతిషికి సీఎం అవకాశం



ఢిల్లీముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో తీహార్ జైలుకు వెళ్లారు. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీప్రజలు తనకు క్లీన్ చిట్ ఇస్తేనే సీఎం పదవిని మళ్ళీ స్వీకరిస్తానని అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. ఇక ఢిల్లీ సీఎంగాకేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఆయన స్థానంలో అతిషికి అవకాశం వచ్చింది.



## ప్రియాంకా గాంధీ రాజకీయాలు

2024 లోక్సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ యూపీలో రాయబరేలి నుండి కేరళలోని వయనాడ్ నుండి పోటీ చేసి రెండుచోట్ల విజయం సాధించారు. దీంతో ఆయన వయనాడ్ లోక్సభ స్థానాన్ని వదులు కొని రాయబరేలి ఎంపీగా కొనసాగు తున్నారు. 2024 సంవత్సరంలో ప్రియాంకగాంధీ రాజకీయాలలో కీలకఅడుగు వేశారు. రాహుల్ గాంధీ వదిలేసిన వయనాడ్ లోక్సభ స్థానం నుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేసి విజయం సాధించారు.



## భారత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం


భారతదేశంలో 2024 ఏప్రిల్, జూన్ 2024 మధ్య లోక్సభ ఎన్నికలు జరిగాయి. 543 స్థానాలకు 7 దశల్లో జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4 న విడుదల య్యాయి. ఈఎన్నికలలో 400 సీట్ల లక్ష్యంతో ఎన్డీఏ ఎన్నికల బరిలోకి దిగగా, ప్రతి పక్షాలు ఇండియా కూటమితో బలంగా తలపడ్డాయి. ఎన్డీఏ 400 సీట్ల లక్ష్యాన్ని చేరు కోలేక పోయినప్పటికీ బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ కూటమి 292 సీట్లు గెలుచుకుని, మెజారిటీ సాధించిఅధికారాన్ని మాత్రం సాధించింది. . అదే సమయంలో విపక్ష పార్టీల ఇండియా కూటమి 234 సీట్లు గెలుచుకుంది. ఇతర పార్టీలకు 17 సీట్లు వచ్చా రియి. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీల విషయానికొస్తే బీజేపీ 240, కాంగ్రెస్ 99, సమాజ్ వాదీ 37, తృణమూల్ కాంగ్రెస్ 29, డీఎంకే 22, టీడీపీ 16, జేడీయూ 12 సీట్లు గెలుచుకున్నాయి. భారత ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టారు. ఇది దేశ రాజకీయాల్లో కీలక పరిణామం.

## జమ్మూ కాశ్మీర్ ఎన్నికలపై



ఈసంవత్సరం జమ్మూ కాశ్మీర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు చరిత్రను సృష్టించాయి .దాదాపు దశాబ్దకాలం తర్వాత జమ్మూ కాశ్మీర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆర్టికల్ 370ని తొలగించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు ఇవి కావడంతో దేశవ్యాప్తంగా అందరి దృష్టి జమ్మూ కాశ్మీర్ ఎన్నికలపైన నిలిచింది. ఈ ఎన్నికల్లో ఒమర్అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ విజయాన్ని సాధించింది. ఒమర్ అబ్దుల్లా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## మహారాష్ట్రలో ఎన్నికలతో మార్పు




2024 సంవత్సరంలో మహారాష్ట్రలో లోక్సభ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. లోక్సభ ఎన్నికలలో మహ రాష్ట్రలో మహాయుతి కూటమికి నిరాశ ఎదురైతే, అసెంబ్లీ ఎన్నికల్లో మహా యుతి కూటమి విజయం సాధించింది. రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఎన్నికలతో త దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎం అయ్యారు. కాగా గతంలో ఏక్నాథ్ షిండే మహారాష్ట్ర డిప్యూటీసీఎంగా ప్రమాణం చేసారు.

## జార్ఖండ్ రాజకీయాల్లో



జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కు 2024 సంవత్సరంలో ఊహించని షాక్ తగిలింది. ఒక కేసులో ఆయనజైలుకు వెళ్లవలసి వచ్చింది. దీంతో చంపై సోరెన్ జార్ఖండ్ సీఎం అయ్యారు. ఆ తర్వాత బెయిల్పైన బయటకు వచ్చిన హేమంత్ సోరెన్ తిరిగి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇక ఏడాది జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ జార్ఖండ్ ముక్తి మోర్చానే విజయం సాధించి హేమంత్ సోరెన్ కే పట్టం కట్టింది.



## అధికారం కోల్పోయిన నవీన్ పట్నాయక్

ఈసంవత్సరం ఒడిస్సా రాజకీయాలలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.. ఒడిస్సా రాజకీయాలలో చరిత్ర సృష్టించిన నవీన్ పట్నాయక్ ఈ సంవత్సరం అధికారాన్ని కోల్పోయారు. 2024 అసెంబ్లీ ఎన్నికలలో ఒడిస్సాలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడంతో నవీన్ పట్నాయక్ ఊహించని విధంగా షాక్ కు గురయ్యారు.



## బంగ్లా రాజకీయాల్లో

ఈఏడాదిలో బంగ్లా రాజకీయాల్లో ఊహించని సంఘటనలు చోటుచేసుకున్నాయి. జనవరిలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన షేక్ హసీనా.. దేశ ప్రధానిగా ఐదోసారి బాధ్యతలు చేపట్టారు. కానీ, దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగసిన ఆందోళనలతో కొన్ని నెలల్లోనే ఆమె ప్రభుత్వం పడిపోయింది. 2024 ఆగష్టులో బంగ్లాదేశ్ రాజకీయ అస్థిరతకు లోనయ్యింది ఈ తర్వాత చోటుచేసుకున్నహింసాత్మక ఘటనల నేపథ్యంలో షేక్ హసీనా దేశాన్ని వీడి భారత్లో తలదాచుకుంది. నోబెల్గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి బంగ్లాదేశ్లో హిందువులపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్లో తాత్కాలిక ప్రభుత్వానికి ముహమ్మద్ యూనస్ సారథ్యం వహిస్తున్నారు.





2024 రౌండప్

# ప్రపంచాన పదనిసలు

## రష్యా ఎన్నికల్లో పుతిన్ విజయం




సాధించిన వ్లాదిమిర్ పుతిన్ ఐదోసారిఅధికారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రక్రియపై అనేక ప్రశ్నలు వచ్చినప్పటికీ.. దాదాపు 80శాతం ఓటర్ల మద్దతుతో గెలిచినట్లు ప్రకటించారు.రష్యాలో 'నూన్ ఎగైనెస్ట్ పుతిన్' క్యాంపెయిన్ నడిచింది. దీనిలో భాగంగా రష్యాలో మాస్కో, సెయింట్ పీటర్స్బర్గ్లో సహా పలు నగరాలలో, ప్రపంచవ్యాప్తంగా కొన్ని రష్యన్ ఎంబసీ కార్యాలయాల ముందు ఓటర్లు గుమిగూడి నిరసన తెలిపారు. దీనిని 'ప్రోటెస్ట్ ఓటింగ్' అని పిలుస్తారు. అయితే, ఈ ప్రదర్శనలు ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపలేదు.

## బ్రిటన్ మహిళా అధ్యక్షురాలు



బ్రిటన్రాజకీయాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జులైలో జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ఓటర్లు కీలక తీర్పు వెలువరించారు. 14 ఏళ్ల కన్జర్వేటివ్ పార్టీ పాలనకు తెరదించుతూ.. లేబర్ పార్టీకి అధికారం కట్టబెట్టడంతో కీర్ స్టార్మర్ పాలనాపగ్గాలు చేపట్టారు. మెక్సికోలో జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్బామ్ విజయం సాధించారు. దీంతో ఆ దేశ తొలిమహిళా అధ్యక్షురాలిగా నిలిచారు.



## ఫ్రాన్స్ ప్రధానిగా ఫ్రాంకోయిస్ బెర్నియర్

ఫ్రాన్స్లో ఈ ఏడాదిజూన్లో మొదటిదశ, జులైలోరెండో దశలో ఎన్నికలు జరగ్గా.. అధ్యక్షుడు మెక్రాన్ కూటమికి చుక్కెదురయ్యింది. ప్రధాని మంత్రి మైఖేల్ బార్నియర్పై విశ్వాస తీర్మానంనెగ్గడంతో నూతన పీఎంగా ఫ్రాంకోయిస్ బెర్నియర్ను మెక్రాన్ నియమించారు.

## జపాన్లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఓటమి




ఈ ఏడాది జరిగిన జపాన్ సార్వత్రిక ఎన్నికలు చర్చనీయాంశమయ్యాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత దేశాన్ని చాలాకాలం పాటు పరిపాలించిన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ, దాని సంకీర్ణ భాగస్వామి కొమెయిటో పార్లమెంటులో మెజారిటీని కోల్పోయారు., జపాన్ను సుదీర్ఘ కాలంగాపాలించిన పార్టీఓటమి చవిచూసింది. అతి చిన్న సంకీర్ణ భాగస్వామి కొమెయిటో కలిసి 215 స్థానాలను కైవసం చేసుకున్నాయి, పాలనకు అవసరమైన 233-సీట్ల మెజారిటీకి తగ్గాయి. ద

## దక్షిణాఫ్రికాలో



2024, మే 29న దక్షిణాఫ్రికాలో సాధారణ ఎన్నికలు జరిగాయి. మూడు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన దక్షిణాఫ్రికా పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్, మే 29న జరిగిన నేషనల్అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటరీ మెజారిటీని కోల్పోయింది. . ఎఎన్సీ అతిపెద్ద పార్టీగా నిలిచినా . వర్ణవివక్ష శకం ముగిసిన తర్వాత ఏఎన్సీ మెజారిటీని కోల్పోవడం ఇదే తొలిసారి. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్కు ఎదురుదెబ్బ తగిలిందనే చెప్పాలి.



## పాకిస్థాన్లో

ఈ ఏడాదిఫిబ్రవరి జరిగిన ఎన్నికల్లో పీఎంఎల్ఎన్, పీపీపీతోపాటు మరికొన్ని పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐపై నిషేధం విధించినప్పటికీ.. ఆ పార్టీకి చెందినఅనేక మంది స్వతంత్రులుగా పోటీ చేశారు. వీరిలో దాదాపు 100 మంది విజయం సాధించి నేషనల్ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

## రాజకీయ,ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న శ్రీలంక..



ఈ ఏడాది నూతనఅధ్యక్షుడిని ఎన్నుకొంది. సెప్టెంబర్లో జరిగిన ఎన్నికల్లోనేషనల్ పీపుల్స్ పవర్ కూటమివిజయం సాధించింది. దీంతో అనుర కుమార దిసనాయకే శ్రీలంక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

## సిరియాలో తిరుగుబాటు



సిరియాలో చాలాకాలంగా మౌనంగా ఉన్న రెబల్ గ్రూపులు బలాన్ని కూడగట్టుకుని సిరియాలో అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఫలితంగా 2000 నుంచి సిరియాను పాలిస్తున్న బషర్ అల్ అసద్ అధికారానికి తెరపడింది. అసద్ సిరియా వదిలి రష్యాలో ఆశ్రయం పొందారు. తిరుగుబాటు గ్రూపు హయత్ తహ్రీర్ అల్-షామ్ సిరియా పరిపాలనను చేపట్టింది.సిరియాకూడా రాజకీయం అస్థిరత్వాన్ని ఎదుర్కొంటోంది. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి స్వస్తి పలుకుతూ సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అసద్ కూడా దేశం నుంచి పారిపోయారు.



## బోట్స్వానా

ఈ దక్షిణాఫ్రికా దేశంలో 2024, అక్టోబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికలు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. బోట్స్వానాలోని డెమోక్రటిక్ పార్టీ దాదాపు 60 ఏళ్ల తర్వాత తొలిసారి అధికారాన్ని కోల్పోయింది. 1966లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన బీడీపీ.. సెంటర్-లెఫ్ట్ ప్రతిపక్షం అంబరిల్లా ఫర్ డెమోక్రటిక్ చేంజ్ (యూడీసీ) చేతిలో ఓడిపోయింది. ఓటర్లు ప్రత్యర్థి పార్టీల వైపు ఎక్కువగా మొగ్గు చూపడంతో బీడీపీ నాలుగో స్థానానికి చేరుకుంది.

## దక్షిణ కొరియా



2024 ఏప్రిల్లో దక్షిణ కొరియా ఓటర్లు నేషనల్ అసెంబ్లీలో ప్రతిపక్ష డెమొక్రాటిక్ పార్టీకి మెజారిటీ సీట్లు ఇచ్చారు. దీంతో పీపుల్స్ పవర్ పార్టీ అధ్యక్షుడు యున్ సుక్ యోల్ అధికారాన్ని కోల్పోవలసి వచ్చింది. 2024 డిసెంబరు ప్రారంభంలో అధ్యక్షుడు యున్ మార్షల్ లా విధించారు. డెమోక్రటిక్ పార్టీ నేతలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత జాతీయ అసెంబ్లీ కూడా యున్పై అభిశంసన తీర్మానాన్ని ఆమోదించింది. దీంతో యున్ అధికారం నుంచి దిగిపోవల్సి వచ్చింది. ప్రధాన మంత్రి హన్ దుక్-సూ తాత్కాలిక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు.



## ఘనా

ఘనాలో కొత్త అధ్యక్షునితో పాటు 275 మంది పార్లమెంటు సభ్యులను ఎన్నుకునేందుకు 2024, డిసెంబర్ 7న సాధారణ ఎన్నికలు జరిగాయి. నేషనల్ డెమోక్రటిక్ కాంగ్రెస్ (ఎన్డీసీ) అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు జాన్ మహామా మొదటి రౌండ్లో మెజారిటీ సాధించారు. రీకౌంటింగ్ లేకుండానే గెలిచారు. అధికార న్యూ పేట్రియాటిక్ పార్టీ (ఎన్పీపీ)అభ్యర్థి మహముదు బవుమియా ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది. పార్లమెంటరీ ఎన్నికల్లో ఎన్డీసీ 276 స్థానాలకు గాను 185 స్థానాలను గెలుచుకుంది. ఎన్పీపీ 87 స్థానాలను గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థులు నాలుగు స్థానాల్లో విజయం సాధించి ఎన్డీసీకి పార్లమెంటులో మద్దతు పలికారు.

## బైడెన్కు బై బై..

.అమెరికాఓటర్లు.. బైడెన్ పాలనకుబై బై చెప్పారు. డెమోక్రాట్లకువిరామం ఇస్తూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ పాలనకుగ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇలా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అమెరికన్లు ఎన్నుకోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. 2024, నవంబర్ 5న అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారు. డెమొక్రాట్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్పై ఆయన భారీ మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్కు 312 ఎలక్టోరల్ ఓట్లు రాగా, కమలా హారిస్కు 226 ఎలక్టోరల్ ఓట్లు వచ్చాయి. సెనేట్లో కూడా రిపబ్లికన్ పార్టీ మెజారిటీ సాధించింది.



## సిక్కింఅసెంబ్లీలో ప్రతిపక్షం అంతం

ప్రభుత్వపనితీరుపై నిఘా ఉంచడానికి ప్రతిపక్షం అవసరం. అయితే సిక్కింలో ఒక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే కూడా లేని విచిత్ర పరిస్థితి నెలకొంది. 32 సీట్ల సిక్కిం అసెంబ్లీలో ఎమ్మెల్యేలంతా ఒకే పార్టీకి చెందినవారు. ఇటీవల రెండు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికారసిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్కేఎం) అభ్యర్థులు ఏకపక్షంగా విజయం సాధించారు

